DATE: 13-02-2022
prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 232
పేజీలు - 10
వెల: రూ 5/-

ఆదివారం 13 ఫిబ్రవరి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,




సర్కారు స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం బోధనకు అనుమతులు
ఉత్తర్వులు జారీ చేసిన పాఠశాల విద్యాశాఖ

5లో



ప్రపంచంలోనే 8వ అద్భుతం
వివక్షకు తావులేని సమాజం కోసం కృషి

5లో



# విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

- త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రకటన
- 17న చర్చలకు రావాలని ఇరు రాష్ట్రాలకు ఆహ్వానం
- విభజన అంశాలపై చర్చలో మార్పులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:** తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై కేంద్రం దృష్టి సారించింది. ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. కమిటీలో కేంద్రం తరపున హోంమంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆశిష్ కుమార్ నేతృత్వం వహించనున్నారు. తెలంగాణ నుంచి రామకృష్ణారావు, ఏపీ నుంచి ఎస్.ఎస్.రావత్ సమావేశంలో పాల్గొననున్నారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలపై కమిటీ సభ్యులు చర్చించనున్నారు. ప్రతి నెల త్రిసభ్య కమిటీ సమావేశం అవుతుందని కేంద్ర హోంశాఖ పేర్కొంది. ఇకపోతే కేంద్ర హోంశాఖ ఎంజెండాలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా అంశాన్ని చేర్చారు. ఈ మేరకు ఏపీ ప్రత్యేక హోదా అంశంపై

- మిగతా 5లో





# కేంద్రంపై మర్లబడదాం

## దేశం మోడీ అబ్బసొత్తు కాదు

## దేశం ఆగమై పోతుంటే చూస్తూ ఊరుకోం

- మోడీకి పిచ్చి ముదిరి.. పిచ్చిపిచ్చి పనులు చేస్తున్నాడు
- అన్ని రంగాలను భ్రష్టు పట్టించాడు
- మోడీ చేతగాని తనం వల్లనే దేశంలో కరెంట్, నీటి సమస్యలు
- మోడీ నుంచి దేశాన్ని కాపాడుకోవాలి
- తెలంగాణ ఉద్యమంలో భువనగిరి బెబ్బులిలా లేచింది
- రాహుల్‌పై సోనోవాల్ విమర్శలపై మండిపాటు
- వరుసగా రెండోరోజూ ఫైర్ అయిన సీఎం కేసీఆర్
- యాదాద్రి సభలో మోడీపై మరోమారు ఘాటు విమర్శలు

**యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి12:** వరుసగా రెండోరోజు అదే దూకుడు..బిజెపి లక్ష్యంగా విమర్శలు.. నేరుగా మోడీని తరిమికొడదామని పిలుపు..జనగామ తరవాత యాదాద్రి సభలో సిఎం కెసిఆర్ మళ్లీ బిజెపిని, మోడీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. తాజాగా రాహుల్‌కు అండగా నిలిచారు.అసోం సిఎం సోనేవాల్ చేసిన విమర్శలపై మండిపడ్డారు. ఇదేనా సంప్రదాయం అంటూ హుంకరించారు. మోడీకి పిచ్చి ముదిరిందని..ఆయన పాలనలో సర్వ రంగాలు భ్రష్టు పట్టాయన్నారు. దేశాన్ని సర్వనాశనం చేస్తున్నందున ఆయన నుంచి రక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. దేశం మీ అబ్బ సొత్తు కాదన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వానికి పిచ్చి ముదురుతోందని సీఎం కేసీఆర్ దుయ్యబట్టారు. యాదాద్రి జిల్లాలో కేసీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ పిచ్చి పిచ్చి పాలసీలు తీసుకొస్తున్నారని తప్పుబట్టారు. 'మోదీ, దేశం నీ అబ్బ సొత్తు కాదు. లాఠీ, లూటీ, మతపిచ్చి.. ఇదే బీజేపీ సిద్ధాంతం. ప్రజా సమస్యలను పక్కనపెట్టి..మత రాజకీయాలు చేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొట్టాలి. మోదీ చేతగానితనం వల్లే దేశంలో కరెంట్ కోతలు, నీళ్ల తగాదాలు వస్తున్నాయి. అభివృద్ధిలో భారత్ స్థానం 101లో నిలిచిందన్నారు. యాదాద్రిలో జరిగిన టిఆర్ఎస్ సభలో సెం కెసిఆర్ మరోమారు మోడీ లక్ష్యంగా తన విమర్శలకు పదను పెట్టారు. మోడీ ప్రభుత్వం మెడమీద కత్తిపెట్టి కరెంట్ సంస్కరణ పేరుతో మీటర్లు పెట్టించిందని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు.

- మిగతా 2లో

## భారత అంతర్గ వివాదాల్లో జోక్యం సహించం

- అమెరికా తదితర దేశాలకు భారత్ ఘాటు హెచ్చరిక
- హిజాబు వివాదం అంతర్గ వ్యవహారమని వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:** తరగతి గదుల్లో హిజాబ్ ధారణపై న్యాయ విచారణ జరుగుతున్న సమయంలో ప్రేరేపిత వ్యాఖ్యలు సరికాదని అమెరికా, తదితర దేశాలకు భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. మీడియా ప్రశ్నలపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ) అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి స్పందిస్తూ,

- మిగతా 5లో

## సర్జికల్ స్ట్రైక్స్ చేశాం.. మళ్లీ చేస్తాం

- దేశరక్షణలో రాజీపడేది లేదు
- అవసరమైతే ఎలాంటి దాడికైనా తెగిస్తాం
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నోట మళ్లీ సర్జికల్ స్ట్రైక్స్ మాట వచ్చింది. భారత్‌పై అక్రమంగా నిఘా పెట్టే వారిపై కచ్చితంగా ఎయిర్ స్ట్రైక్స్, సర్జికల్ స్ట్రైక్స్ చేసి తీరుతామని సంచలన ప్రకటన చేశారు. గతంలోనూ ఇలాగే చేశామని, ఇప్పుడు కూడా చేయడానికి రెడీగానే ఉన్నామని ప్రకటించారు. ఉత్తరాఖండ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా

- మిగతా 2లో


## పారిశ్రామికవేత్త రాహుల్ బజాజ్ కన్నుమూత

- సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు
- బజాజ్ మృతికి కేసీఆర్ సంతాపం



5లో

## ప్రజానాడి




## కేసీఆర్ ఢిల్లీలో చెల్లని రూపాయి

- జనగామ సవాళ్లకు.. జనగామలోనే సమాధానం ఇస్తాం
- కల్వకుంట్ల రాజ్యాంగం అమలు కోసమే జనగామ సభ
- కరెంట్ మీటర్లు పెట్టమని కేంద్రం ఎప్పుడూ చెప్పలేదు
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరని గుర్తుంచుకో
- నశం పెడితే మేం జండూబామ్ పెడతామని హెచ్చరిక
- కేసీఆర్ విమర్శలపై మండిపడ్డ బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** ముందు ఇంటిని చక్క బెట్టుకో..తరవాత ఢిల్లీ సంగతి అంటూ.. తెలంగాణ సీఎం కేసీఆర్‌పై బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ మరోసారి మండిపడ్డారు. త్వరలోనే జనగామలోనే బిజెపి బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని ..అందుకు తగ్గట్లుగానే ఘాటుగానే సమాధానం ఇస్తామని బండి సంజయ్ తెలిపారు. శుక్రవారం నాడు జనగామలో కేసీఆర్ ఎందుకు బహిరంగ సభ పెట్టారో అర్థం కావడం లేదన్నారు. కల్వకుంట్ల రాజ్యాంగం అమలు చేస్తున్నానని చెప్పడానికే కేసీఆర్ జనగామ సభ పెట్టి ఉంటారని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

- మిగతా 2లో



## మెడికల్ కళాశాల పనులను పశీలించిన కలెక్టర్ రవి



**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజా మంటలు) :** జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవి అధికారులను ఆదేశించారు., జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, ప్రసూతి ఆసుపత్రి లోని అదనపు పడకల భవన నిర్మాణ పనుల పురోగతి పై అధికారులు, గుత్తేదారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. తదుపరి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల లో పర్యటించి విద్యార్థులుతో విద్యాబోధన ,

- మిగతా 5లో



# కేంద్రంపై మర్లబడదాం

మొదటిపేజీ తరువాయి..

విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తేనే డబ్బులిస్తాం లేకుంటే ఇవ్వబోమని బీజేపీ ప్రభుత్వం చెబుతోందని అన్నారు. ప్రధానమంత్రి మోదీని తరిమి తరిమి కొట్టాలని సూచించారు. మోదీ ప్రభుత్వం ఎనిమిదేళ్లు దేశాన్నినాశనం చేసిందని, మోదీ ప్రభుత్వం ఏ రంగానికీ న్యాయం చేయలేదని మండిపడ్డారు. సంగతి చూస్తాం అంటున్నారు.. ఏం చూస్తారు కేసీఆర్ సంగతి. మోదీ ప్రభుత్వానికి పిచ్చి ముదురుతోంది. మోదీ ప్రభుత్వం పిచ్చి పిచ్చి పాలసీలు తెచ్చాయి. ఏడాదిపాటు రైతుల్ని ఏడిపించారు. రైతుల్ని అవమానించారు. గుర్రాలతో తొక్కించారు. చివరకు రైతుల మీద కార్లు కూడా ఎక్కించారు. తెలంగాణకు ఎందుకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. మతతత్వం బీజేపీ ఉంటే.. పెట్టుబడులు పెట్టేందుకు ఎవరైనా వస్తారా. సిగ్గుపడాలి నరేంద్ర మోదీ. మోదీ ప్రభుత్వానికి పిచ్చి ముదురుతోందని ఘాటుగగా విమర్శలు చేశారు. మోదీ ప్రభుత్వం పిచ్చి పిచ్చి పాలసీలు తెచ్చాయి. కర్ణాటకలో మత పిచ్చి లేపారు. కర్ణాటకలో ఏం జరుగుతుందో చూస్తున్నాం కదా. సిలికాన్ వ్యాలీలో ఆడబిడ్డల మీద, విద్యార్థుల మీద దాడులు జరుగుతున్నాయి. విద్యార్థుల మధ్య మతకలహం పెడుతోంది బీజేపీ. దేశంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగింది నిజం కాదా. మోదీ ఉజ్వలమైన పరిపాలనలో పరిశ్రమలు మూతపడటం నిజం కాదా. ఏ రంగానికి మేలు చేసింది బీజేపీ ప్రభుత్వం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. అన్నీ గ్రహిస్తున్న మనం అవసరమైతే మర్లబడాలని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన నాడు.. భువనగిరి ఒక బెబ్బులిలా లేచిందని.. ఏరోజు కూడా తగ్గకుండా ఉద్యమంలో తన వెంట భువనగిరి ప్రజలు నడిచారని సీఎం కేసీఆర్ వెల్లడించారు. అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. రైతుబంధుతో గ్రామాలు పచ్చబడ్డాయి. ఉద్యోగులకు సంబంధించి చిన్న చిన్న సమస్యలున్నాయి. 40 ఏళ్లపాటు పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ రూల్స్ సరళీకరిస్తాం' అని కేసీఆర్ ప్రకటించారు. సమైక్య రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నరు. వలసలు పోయారు. బతుకపోయారు. ఆగమగమైనం. కాబట్టి వ్యవసాయాన్ని స్థిరీకరించు కోవాలని రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు ఇంకా ఎన్నో సదుపాయాలు చేసుకుంటున్నాం. దేశంలోని ఏ రాష్ట్రంలో ఉచితంగా కరెంటు సరఫరా చేయరు. చేసినా 24 గంటలు ఇవ్వరు. పట్టుపట్టి మనం చేసుకుంటున్నం.. ఒకటి కాదు అనేక రంగాల్లో చేసుకుంటున్నట్లు వివరించారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణలో చాలా ఇబ్బందుల్లో ఉన్న కరెంటు.. ఆంధ్రప్రదేశ్‌లో ఇవాళ ఇంకా బాగు కాలేదు.. తెలంగాణలో బాగా కష్టపడి చేసుకున్నం. మన సొంత పైసలు పెట్టి 24 గంటలు అన్ని రంగాలకు కరెంటు ఇస్తున్నం. ఎవరో అడిగితే.. అసెంబ్లీలో నేను మా రైతులపరంగా 10వేలకోట్లయినా.. 15వేల కోట్లయినా రాష్ట్ర ప్రభుత్వం కడుతది అని చెప్పినా. మా రైతుల ఇంకా బాగుపడాలే. ఇంకో ఐదారేళ్లు రైతుబంధు, ఫ్రీ కరెంటు, ఫ్రీగా నీళ్లు ఇస్తే అప్పులు పోయి రైతులు మంచిగై.. గ్రామాలు చల్లగుంటయ్. రైతు పండించే పంటతో ఒక రైతే బతుకడు కాబట్టి మేం చేసుకుంటుం.. మీరు ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పినా. కానీ నరేంద్ర మోదీ, ఆయన ప్రభుత్వం మెడమీద కత్తిపెట్టి కరెంటు సంస్కరణలు పేరు మీద.. ప్రతి బాయికి, బోరుకు, మోటరుకు మీటరు పెట్టాలే అంటున్నది.. రైతులకు డైరెక్ట్ సబ్సిడీ ఇయ్యద్దని ఒత్తిడి తెస్తోంద న్నారు.గ్రీన్ పవర్ కొనాలే. ఆయన దోస్తులు.. పెట్టుబడిదారులు ఎవరో.. 30వేల మెగావాట్ల సోలార్ పవర్ పెడుతడట.. మనం కొనాల్నట. నాగార్జున సాగర్, శ్రీశైలంలో ఇదే జిల్లాలో పులిచింతలకాడ మనకు హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ఉంటే.. అది ఉన్నా కూడా దాన్ని బంద్ పెట్టి.. ఆయన తరఫున పెట్టుబడిపెట్టే షావుకార్లు ఇచ్చేదే కొనాల్నట. దానికి అంతమైన పేరు విద్యుత్ సంస్కరణ. విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తేనే మీకు డబ్బులు ఇస్తం.. లేకుంటే ఇయ్యం.. ఇదీ నరేంద్ర మోదీ ప్రభుత్వానికి పిచ్చిక్కి రైతులతో పెట్టుకుంటున్నరు.. దీన్ని ఒప్పుకుందమా? అంటూ ప్రశ్నించారు. ఫ్రీగా కరెంటు ఇవ్వాలంటే.. మరి ఏం చేద్దాం.. నరేంద్ర మోదీని.. తరిమితిరిమి కొట్టాలి' అంటూ పిలుపునిచ్చారు. భువనగిరి జిల్లా అయితదని కలలో కూడా అనుకోలేదు. తెలంగాణ వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలలో భాగంగా భువనగిరిని జిల్లాగా చేసుకున్నాం. ఈ జిల్లా చాలా కరువు ప్రాంతంగా.. చాలా ఇబ్బందులు పడుతూ ఉండేది. కొంత మేరకు సమస్య పరిష్కారం అయింది. కాళేశ్వరం జలాలు ఇక్కడికి వచ్చాయి. బస్వాపూర్ రిజర్వాయర్‌తో సహా.. పునాదిగాని కాలువ, పిలాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువ అన్నీ పూర్తవుతాయి. సంపూర్ణంగా అన్ని గ్రామాలకు నీళ్లు లభిస్తాయి. ఇక్కడ పరిపాలనా భవనం ఈరోజు ప్రారంభించుకున్నందుకు జిల్లా ప్రతినిధులను, ప్రజలను అందరినీ అభినందిస్తున్నా.. అని సీఎం కేసీఆర్ తెలిపారు. భువనగిరిలో అద్భుతమైన పోరాట కార్యక్రమాలు చేశారు. అద్భుతమైన ప్రజాయుద్ధం కొనసాగింది. తద్వారా తెలంగాణ వచ్చింది. ఇప్పుడు రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు చేసుకుంటున్నాం. పెన్షన్లు ఇచ్చుకుంటున్నాం. సాంఘీక కార్యక్రమాలు కావచ్చు.. మంచినీళ్లు కావచ్చు.. ఇంకా కొన్ని సమస్యలను పరిష్కరించుకుంటున్నాం. రైతు చనిపోతే రైతు బీమా ఎంత బాగా అందుతున్నదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మీ కండ్ల ముందు అన్నీ కనిపిస్తున్నాయి. నేను కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణ రాకముందు కరెంట్ ఎప్పుడు ఉండేదో ఎవ్వరికీ తెలియదు. ఇప్పుడు ఇన్వర్టర్లు లేవు.. జనరేటర్లు కూడా మాయం అయిపోయాయి. ఇవాళ మోటర్ కాలుడు లేదు.. ఎవరి ఇంట్లో బుగ్గ కాలడం కూడా లేదు. 24 గంటలు ప్రతి రంగానికి నాణ్యమైన కరెంట్ ఇచ్చే రాష్ట్రం తెలంగాణ. ఆవిషయం కూడా మీ కళ్ల ముందనే ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అభివృద్ధి సాధిస్తోంది. మనం కరెంట్ వాడేదానిలో తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంది. అనేక రంగాలలో.. ఎన్నో రాష్ట్రాలకు మనం దర్శంగా ఉన్నాం. అనేక విషయాల్లో ముందుకు దూసుకెళ్తున్నాం.. అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. సభలో మంత్రులు వేముల ప్రశాంతరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# గ్రోత్ కారిడార్‌గా వరంగల్-హైదరాబాద్

- కొత్త జిల్లాల ఏర్పాటుతో అద్భుతమైన ప్రగతి
- ఐటితో పాటు పారిశ్రామిక ప్రగతిలో మరింత ముందుకు
- ఇప్పటికే భారీగా పెరిగిన భూమల ధరలతో ప్రజలకు సంపద
- పెరిగిన భూగర్భ జలాలతో నీటి సమస్యలు తీరాయి
- యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ప్రారంభోత్సవంతో సీఎం కేసీఆర్
- దళితబంధుతో ఎస్సీలకు ఎన్నో ప్రయోజనాలు
- ఉద్యోగుల రూల్స్ బుక్ మార్చాలి
- వారు రిటైర్ కాగానే గౌరవంగా సాగనంపేలా ఉండాలి




యాదాద్రి,ఫిబ్రవరి12: యాదాద్రి కూడా హైదరాబాద్‌లో కలిసిపోతుందని సిఎం కెసిఆర్ తెలిపారు. యాదాద్రి, జనగామ,వరంగల్,హన్మకొండలు జిల్లాలుగా ఏర్పడడంతో ఇక్కడ అద్భుతమైన గ్రోత్ కారిడార్ కాబోతున్నదని అన్నారు. రానున్న రోజుల్లో ఇక్కడ అద్భుతమైన ప్రగతి కనపిస్తుందన్నారు. పారిశ్రామికంగా, ఐటిపరంగా కూడా ఈ ప్రాంతం గణనీయమైన పురోగతి సాధిస్తుందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ భవనాన్ని శనివారం కెసిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సిఎం కెసిఆర్ మాట్లాడారు. తెలంగాణ వచ్చాక సంపద బాగా పెరిగిందన్నారు. ఉద్యోగుల జీతాలు ఇంకా పెరుగుతాయని, దళితులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని, 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే వస్తాయని, ఉద్యోగాల విషయంలో కొందరు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్య బట్టారు. తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయన్నారు. గొర్రెల పెంపకంలో తెలంగాణలో ఇండియాలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. తెలంగాణ అద్భుత ప్రగతి సాధిస్తోందని కొనియాడారు.

తెలంగాణలో భూగర్భ జలాలు పెరిగాయని, భూముల విలువ విపరీతంగా పెరిగాయని ప్రశంసించారు. యాదాద్రి జిల్లా ఏర్పాటును ఎవరూ ఊహించలేదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యాదాద్రి జిల్లా ఏర్పాటు కోరినా సాధ్యపడలేదన్నారు. తెలంగాణ వచ్చాకే అది సాధ్యమైందని సిఎం కెసిఆర్ ప్రశంసించారు. దివంగత ఎన్టీఆర్‌ను మంచిర్యాల జిల్లా కావాలని అడిగినా అదీ సాధ్యపడలేదని గుర్తు చేశారు. భువనగిరి సులువుగా అభివృద్ధి చెందే ప్రాంతమని, ఇక్కడ జిల్లా కలెక్టరేట్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. భువనగిరిలో ఇప్పుడు ఎకరం భూమి రెండు నుంచి మూడ కోట్ల వరకు ధరలు పలుకుతున్నాయని ప్రశంసించారు. మారుమూల ప్రాంతాల్లోనూ 20 లక్షలకుపైనే భూముల ధరలు ఉన్నాయని కెసిఆర్ పేర్కొన్నారు. భువనగిరి జిల్లా ఏర్పాటు చేసుకొని, అద్భుతమైన జిల్లా కలెక్టరేట్‌కు ప్రారంభించింకున్నం దుకు జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కలెక్టర్‌ను అభినందిస్తున్నాను. ఎప్పుడు ఎవరూ ఊహించిన మాట కాదు. భువనగిరి జిల్లా అయిదని కలలో ఎవరూ అనుకున్న మాట కాదు. అందరికీ అన్ని విషయాలు అర్థం కావన్నారు. జిల్లాల ఏర్పాటు పక్రియ ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు సంప్రదించి మొదటి వ్యక్తి ఛత్తీస్‌గఢ్ చీఫ్ అడ్వైజర్. తెలంగాణ రాష్ట్రం కావాలని ఉద్యమం చేసిన సందర్భంలో నేను ఆయనను డజన్ సార్లు కలవడం జరిగింది. చాలా మందికి అపనమ్మకం, ఆత్మవిశ్వాసం లేకపోవడంతో ఏమో కొట్లాడుతున్నరు గానీ తెలంగాణ అయితదా అని చాలా మంది సంశయజీవులే పెద్ద సంఖ్యలో ఉండిరి. మాకు సంపూర్ణ నమ్మకం ఉండే.. ఈ సారి తెలంగాణ వందకు వందశాతం వస్తదని. ఛత్తీస్‌గఢ్ అడ్వైజర్‌ను ఛత్తీస్‌గఢ్ మధ్యప్రదేశ్ నుంచి విడిపోయిన రాష్ట్రం కదా.. ఏం చేశారని, ఏం స్టెప్స్ తీసుకున్నరని అడిగి తెలుసుకున్నాం. ఛత్తీస్‌గఢ్‌లో బస్తర్ జిల్లా ఉండేదని, దానిపై పెద్ద జోక్స్ ఉండేవి. బస్తర్ జిల్లా కేరళ రాష్ట్రం కంటే పెద్దగా ఉంటదని జోక్స్ ఉండేవి. ఇప్పుడు దాన్ని నాలుగైదు జిల్లాలు చేశారు. అందులో ప్రధాన పాత్ర వహించింది ఛత్తీస్‌గఢ్ అడ్వైజర్. వారిని అడిగాం అరౌండ్ పది లక్షలు, 10-12 లక్షలు ఉంటే ఈజీ, కొన్ని సందర్భాలు, ప్రత్యేక పరిస్థితుల్లో 5లక్షల పాపులేషన్ ఉన్నా ఆయన గోహెడ్ అని చెప్పారు. భోనగిరి ర్యాపిడ్‌గా వేగంగా డెవలప్ అయ్యే ప్రాంతం. యాదాద్రి టెంపుల్ అభివృద్ధి అయిపోతే.. అనూహ్యంగా అభివృద్ధి చెందుతుంది. బీబీనగర్, భువనగిరి, ఘట్కేసర్, హైదరాబాద్ అంతా కలిసిపోయి కారిడర్‌గా ఉంటది. తాను కలగనే కారిడార్ వరంగల్ - హైదరాబాద్ అద్భుతమైన కారిడార్ అవుతుంది. వాటి మధ్యలో వచ్చేవన్నీ గ్రోత్ సెంటర్స్ అవుతాయ్. భువనగిరి, జనగామ, హనుమకొండ, వరంగల్, మేడల్చ్ జిల్లా కేంద్రాలు కావడం ద్వారా వచ్చేటటువంటి గ్రోత్.. అందరు సామాన్యులకు అర్థం కాదు. ఈ క్రమంలోనే భువనగిరి, యాదాద్రిలో భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మాగనూర్ మండల కేంద్రంలో అక్కడ భూమి ఎవరు అడగకపోయేవారు. . అక్కడ సైతం రూ.25లక్షల ఎకరంకు తక్కువ లేదు. తెలంగాణ శివారులోని కర్ణాటకలో రూ.4లక్షలు, రూ.5లక్షలు ఉంటే.. మన ప్రాంతంలో రూ.25లక్షలకు తక్కువ లేదని ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి చెప్పిండు. మారుమూల ప్రాంతాల్లోని ఆదిలాబాద్ అడవి జిల్లా, అచ్చంపేట, నారాయణపేట జిల్లాలో భూముల ధరలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో మంత్రులు జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో దళిత బంధు కార్యక్రమం అద్భుతమైనదని.. ఆ పథకం కింద దళితులకు కేవలం రూ.10 లక్షలు ఇవ్వడమే కాదు.. ఇదివరకు దళితులకు లేని ఎన్నో రిజర్వేషన్లను ఈ స్కీమ్ ద్వారా కల్పిస్తున్నామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం కేసీఆర్ కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడిన సీఎం కేసీఆర్.. ఇదివరకు దళితులకు రాని ఎన్నో సౌకర్యాలను ఇప్పుడు అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరంగంలో దళితులకు కూడా రిజర్వేషన్లు కల్పించడమే దళిత బంధు ముఖ్య ఉద్దేశం. విదేశీ విద్యలో కూడా పేద విద్యార్థులకు 20 లక్షలు ఇచ్చి వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అద్భుతమైన పెట్టుబడులు వస్తున్నాయి. దేశం కిందికి పోతుంటే... రాష్ట్రం మాత్రం అద్భుతంగా పురోగమిస్తోంది. ఉద్యోగులకు సంబంధించి చిన్నాచితక సమస్యలు వస్తాయి. అవి కామన్. 69లో జరిగింది ముల్కీ రూల్స్ పోరాటమే. కేంద్ర ప్రభుత్వం ఏడిపించినా.. 95 శాతం రిజర్వేషన్లు లోకల్స్ కోసమే కేంద్రం నుంచి కొట్లాడి తీసుకొచ్చా. 95 శాతం ప్రభుత్వ ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే. గెజిటల్ పోస్టులు కూడా మల్టీ జోనల్ పోస్టులుగా తీసుకొచ్చాం. అవి కూడా 95 శాతం తెలంగాణ బిడ్డలకే వస్తాయి. ఇవి తెలియక కొందరు పిచ్చిగా మాట్లాడుతున్నారు. తెలంగాణలో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలి. ఉద్యోగుల సర్వీస్ రూల్స్ మారాలి. ఉద్యోగ సంఘాల నాయకులను కోరేది కూడా అదే. సర్వీస్ నిబంధనలు సరళీకరించాలి. రిటైర్ అయ్యేనాటికి సర్వీస్ రూల్స్ సులభంగా ఉండాలి.. అని సీఎం కేసీఆర్ వెల్లడించారు. వారికి రిటైర్ కాగానే దండవేసి సగౌరంగా వారి డబ్బులును ఇచ్చేలా చూడాలి÷-సి ఉంది. దీనికోసం సర్వీస్ రూల్స్ మాట్లాడుతామని అన్నారు.

# కేసీఆర్ ఢిల్లీలో చెల్లని రూపాయి

మొదటిపేజీ తరువాయి..

వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెడతామని కేంద్రం ఎప్పుడు చెప్పిందని బండి సంజయ్ ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ చెల్లని రూపాయి అని.. ఢిల్లీలో ఆయన్ను ఎవరూ పట్టించుకోరని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కథలు చెబుతాడా? సోయి లేకుండా మాట్లాడే కేసీఆర్ మాటలను ఎవరూ నమ్మరని ఫైర్ శనివారం నాడిక్కడ అయ్యారు. జనగాం సభలో కేసీఆర్ మాటల తూటాలకు రాష్ట్ర బీజేపీ నేతల కౌంటర్లతో.. తెలంగాణలో బీజేపీ వర్సెస్ టీఆర్ఎస్‌గా డైలాగ్ వార్ మొదలైంది. జిల్లాల పర్యటనలో భాగంగా జరిగిన సభలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటరిచ్చారు. కెసిఆర్ చేసిన విమర్శలు,చెప్పిన విషయాలన్నీ అబద్ధాలేనన్నారు. యూపీ ఎన్నికల్లో ప్రచారానికి వెళ్తానన్న కేసీఆర్‌ను.. ఎవరూ పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్.. ఓ చెల్లని రూపాయి అని విమర్శించారు. ఎందుకోసం బహిరంగ సభలు పెడుతున్నారో అర్థం కావడంలేదన్నారు. రాజ్యాంగంపై క్షమాపణలు చెబుతారని అనుకున్నానని.. కానీ ఆయనలో ఇంకా మార్పు రాలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం ప్రసంగం వినలేకపోయాను? కానీ ప్రజలు చాలా ఎంజాయ్ చేసినట్లు తెలుస్తోందన్నారు. కల్వకుంట్ల రాజ్యాంగం అమలు చేస్తా అని చెప్పడానికే కేసీఆర్ జనగామ బహిరంగ సభ పెట్టారని బండి సంజయ్ విమర్శించారు. ప్రపంచంలో అత్యంత పెద్ద పార్టీ బీజేపీ.. టిఆర్ఎస్ చిన్న పార్టీ అన్నారు. కేసీఆర్ సోయి లేకుండా మాట్లాడారు? ఆయన పై విచారణ ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలను రెచ్చకొట్టడానికి సెంటిమెంటును రగల్చడానికే కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. కేంద్రం ధాన్యం కొనగోలు చేయమని ఎక్కడ చెప్పలేదన్న బండి సంజయ్.. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడతామని కేంద్రం ఎక్కడైనా లేఖ ఇచ్చిందా అని బండి సంజయ్ ప్రశ్నించారు. డిస్కంలకు 48 వేల కోట్ల రూపాయల అప్పులు బాకీ ఉన్నారని ఆయన గుర్తు చేశారు. హుజురాబాద్‌లో ఎంతమందికి దళితబంధు ఇచ్చారో జాబితా విడుదల చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. 317 జీవో సవరించాలని ఉపాధ్యాయులు ఆందోళన చేస్తుంటే పోలీసులు అరెస్టులు చేస్తున్నారు.. అరెస్ట్ చేసినవారిని వెంటనే విడుదల చేయాలని బండి సంజయ్ కోరారు. కేసీఆర్ అవినీతి సామ్రాజ్యం కూలిపోతుందని.. అందుకే మరోసారి తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలిస్తున్నాడని బండి సంజయ్ నిప్పులు చెరిగారు. కల్వకుంట్ల రాజ్యాంగం కావాలో, అంబేద్కర్ రాజ్యాంగం కావాలో తెలంగాణ ప్రజలు తేల్చుకోవాలన్నారు. బీజేపీ అంటే కేసీఆర్ భయపడిపోతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ పిడికెడు అని కామెంట్ చేసిన కేసీఆర్ ఎందుకు అలా భయపడుతున్నారని నిలదీశారు. త్వరలోనే జనగామలో బహిరంగ సభ పెట్టి టీఆర్ఎస్ పార్టీని అడ్రస్ లేకుండా చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలను నశం పెట్టి కొడుతామని కేసీఆర్ హెచ్చరిస్తారా..కేసీఆర్ నశం పెడితే మేము జండూబామ్ పెడుతామని కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ పై ఖచ్చితంగా దర్యాప్తు జరుగుతదన్నారు. ముఖ్యమంత్రి అయి ఉండి బాధ్యత లేకుండా మాట్లాడుతు న్నారన్న బండి సంజయ్.. తెలంగాణలో కల్వకుంట్ల రాజ్యాంగాన్ని జనగామ సభ



నుంచే అమలు చేస్తున్నానని భ్రమలో ఉన్నాడన్నారు. నోరు తెరిస్తే మందువాసన వచ్చే కేసీఆర్ ను పక్కాగా సభలోనే డ్రంక్ అండ్ డ్రైవ్ చేపిస్తం అన్నారు. తాగినట్లు తేలితే... జైలుకు పంపుతామని.. ఆ స్కీం కేసఆర్ కోసం కచ్చితంగా తీసుకొస్తా అన్నారు. సభ సందర్భంగా బీజేపీ కార్యకర్తలను దౌర్జన్యంగా అరెస్ట్ చేశారన్నారు. సీఎం సభకు రెండ్రోజుల ముందు నుండే కార్యకర్తలను అరెస్టు చేసి స్టేషన్లో పెట్టారన్నారు. పోలీసుల సమక్షంలో దాడులు చేయిస్తున్నరని.. బీజేపీ కార్యకర్తలు లాఠీలకు, దాడులకు భయపడకుండా బయట కొచ్చి భారతమాతాకీ జై అంటూ జెండా పట్టుకుని వస్తున్నారన్నారు. తెలంగాణలో పాలన ఇలాగే కొనసాగితే.... నిజాం పాలన మాదిరిగా కేసీఆర్ వస్తుంటే... చెప్పులు చేతుల్లో పట్టుకుని వంగి వంగి దండాలు పెట్టాలేమో? అన్నారు. సీఎం సభ పెడితే ప్రభుత్వం చేసిన పనులు చెప్పాలని..డబుల్ బెడ్రూం, నిరుద్యోగ భృతి ఎంత మందికి ఇచ్చావో చెప్పాలన్నారు. సంక్షేమ పథకాల గురించి మాట్లాడాలి కానీ..బీజేపీపై మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలు అంటే కేసీఆర్ ఫ్యామిలికి గజగజ అన్నారు. మీడియా సమావేశంలో రాజాసింగ్ కూడా పాల్గొన్నారు.

# మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి చిచ్చు

## ధామి వ్యాఖ్యలకు కపిల్ సిబల్ ఖండన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:దేశ రాజకీయాల్లో మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి చర్చల్లోకి వచ్చింది. దీంతో బీజేపీ, కాంగ్రెస్ మధ్య మళ్లీ మాట యుద్ధం ప్రారంభమైంది. తాజాగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ అంశంపై మాట్లాడారు. రాష్ట్రంలో తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనపై కాంగ్రెస్ సీనియర్ నేత కపిల్ సిబాల్ స్పందించారు. సీఎం పుష్కర్ సింగ్ ధామీ గారూ? మీరూ, మీ పార్టీ చిక్కుల్లో పడకండి. ఉమ్మడి పౌరస్మృతి అంటూ ఇబ్బంది ల్లో పడకండి. న్యాయ సలహాలు మీకు ఎంతో అవసరం.

ఉత్తరాఖండ్‌లో మీరు ఓడిపోతున్నారని మీ ప్రకటన చూస్తే ఇట్టే అర్థమైపోతోంది అంటూ కపిల్ సిబాల్ ట్విట్టర్ వేదికగా విమర్శించారు. ÷ూష్ట్రంలో గనక తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి శనివారం ప్రకటించారు.

ఇదే విషయంపై తీర్మానం చేయడానికి ఓ కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉమ్మడి పౌరస్మృతితో సామాజిక సామరస్యత పెరుగుతుందని, లింగ సమన్యాయం కూడా జరుగుతుందని, మహిళా సాధికారతను కూడా సాధించుకోవచ్చని సీఎం ధామీ వివరించారు.

# సర్జికల్ స్ట్రైక్స్ చేశాం.. మళ్లీ చేస్తాం

మొదటిపేజీ తరువాయి..



అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ రక్షణ విషయంలో మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. యూపీఏ ప్రభుత్వం దేశ రక్షణతో చెలగాటమాడిందని, తాము మాత్రం ఈ సంస్కృతిని ప్రోత్సహించదలుచుకోలేదని అన్నారు. మోదీ హయాంలో దేశాన్ని సురక్షితంగా ఉంచడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఇక ముందు కూడా ఈ చర్యలే తీసుకుంటామని అమిత్‌షా ప్రకటించారు. ఇప్పుడు కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉందని, మన్మోహన్- సోనియా సర్కార్ లేదని, ఈ విషయం పాకిస్తాన్ మరిచిపోయి ఉంటుందని అమిత్‌షా చురకలంటించారు. కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా ఉగ్రదాడులు జరిగాయని ఆరోపించారు. కానీ? మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్జికల్ స్టైక్స్ర్, ఎయిర్ స్టైక్స్‌ర్తో తగిన కౌంటర్ ఇచ్చామని అమిత్‌షా ప్రకటించారు.



మన ఊరు- మన బడి కార్యక్రమం అమలుపై ఆర్థిక మరియు విద్యాశాఖ మంత్రులు హరీష్ రావు మరియు సబితాఇంద్రారెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జగిత్యాల జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా కలెక్టర్ జి. రవి



జగిత్యాల జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేశ్‌లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల రూరల్ ఎమ్మార్వోగా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన నవీన్

## టైలరింగ్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సికి వినతి

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో గత 12 రోజులుగా కూలి రేట్లు పెంచాలని జగిత్యాల టైలరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెలో భాగంగా ఇన్ని రోజులైనా వారి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈరోజు టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని మాకు అండగా



నిలవాలని కోరారు. వారి సమస్యల పట్ల వెంటనే స్పందించి లేబర్ కమిషనర్ తో మాట్లాడుతూ.... టైలర్ ఓనర్స్ మరియు టైలర్ వర్కర్స్ మధ్య సమన్వయం ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... మీ సమస్యల పరిష్కారం కొరకు నా వంతు కృషి చేస్తానని వర్కర్స్ యూనియన్ కు హామీ ఇచ్చారు.

## ముగిసిన జగిత్యాల పద్మశాలి సేవా సంఘ ఎన్నికల నామినేషన్ల పర్వం

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ పద్మశాలి సేవా సంఘం ఎన్నికల నామినేషన్ దాఖలు శనివారంతో ముగిసింది. జగిత్యాల పట్టణంలో అధిక సంఖ్యలో ఉన్న పద్మశాలి సామాజిక వర్గం ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఇతర సామాజిక వర్గాలు, రాజకీయ పార్టీ నాయకులు కూడా ఆసక్తిని చూపిస్తారు. ఈ నెల 27 న ఆదివారం జరిగే సంఘం ఎన్నికల్లో 36 మంది అభ్యర్థులు పోటి పడనున్నారు. ఈ ఎన్నికలను, ప్రశాంతంగా, ఎలాంటి ప్లెక్సీ బ్యానర్స్ వాడకుండా, ఆదర్శవంతంగా నిర్వహించడానికి ఎన్నికల అధికారులుగా పద్మశాలి అఫిషియల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఏవియన్ రాజు, కస్తూరి శ్రీధర్, కొక్కుల రాజేష్, వడ్డేపల్లి శ్రీనివాస్, దండే గోవర్ధన్, మచ్చ శంకర్, ఎన్నికల కమిటీ సభ్యులు ఎలిగేటి నర్సయ్య, గాజంగి నందయ్య, దాసరి మహేందర్, గుర్రం రాము, కురిక్యాల సర్వేశ్వర్ తదితరుల ఆధ్వర్యంలో జరగనున్నాయి. కోవిడ్ నిభంధనలు తప్పని సరిగా పాటించ వలెనని కోరారు.

## సత్కర్మ ఫలం అందరికి చెందాలి

### - మంత్రి ఈశ్వర్

**ధర్మపురి ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** సామాజిక హితం కోసం పవిత్ర భీష్మ ఏకాదశి నాడు తాము సంకల్పించి స్వయంగా చేసిన హోమ వ్రతాదుల ఫలం ప్రజలందరికీ చెందాలని ఆ లక్ష్మీ నరసింహ స్వామి ని వేడుకుంటున్నా మని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం ధర్మపురి క్షేత్రం లోని దేవస్థాన ఆవరణలో నిర్వహించిన సుదర్శన హోమం, సత్యనారాయణ వ్రతం, స్వామి వారి కళ్యాణం సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ భీష్మ ఏకాదశి పర్వదినాన సుదర్శన హోమం నిర్వహించడం పుణ్యప్రద మని పండితులు చెప్పగా ఆచరించామని, ఆయు అరోగ్య వృద్ధి, ఆపద రాకుండా, సకల జనుల సుఖ శాంతులు ప్రధాన లక్ష్యంగా హోమాదులు నిర్వహించా మన్నారు. ఈఓ శ్రీనివాస్,



వేద పండితులు రమేశ్ శర్మ, రాజగోపాల్ శర్మ, ఉప ప్రధాన, ముఖ్య అర్చకులు నెరెళ్ల శ్రీనివాసాచార్య, నంబి శ్రీనివాసా చార్య, అరుణ్, వామన్, మున్సిపల్ చైర్ పర్సన్ సత్తెమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, తమ సిబ్బందితో పాటు దేవస్థానం సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**కొడిమ్యాల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో 50 లక్షల రూపాయల సీసీ రోడ్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్. ఎంపీపీ మేనేని స్వర్ణలత, జడ్పీటీసీ పునీగోటి ప్రశాంతి, సింగిల్ విండో చైర్మన్ రాజ నర్సింగారావు, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కృష్ణరావు, సర్పంచ్ లత తిరుమలేష్, వార్డ్ మెంబర్స్, గ్రామ పంచాయితీ సిబ్బంది, కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం డైరెక్టర్ బొడ్ల సతీష్, టిఆర్ఎస్ మండల్ ఉపాధ్యక్షులు రొడ్డ శరత్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దేవయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బొమ్మనపల్లిలో చైన్ స్నాచింగ్ చేసిన వ్యక్తి అరెస్ట్

### 15 గ్రా. బంగారు గొలుసు, బైక్ స్వాధీనం

**చిగురుమామిడి ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** తేదీ ఫిబ్రవరి 7 2020 రోజున సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో దుద్దెనపల్లి కి చెందిన యాలం వనజ అనే మహిళ ఆర్టీసీ కండక్టర్ గా విధులు ముగించుకుని హుస్నాబాద్ నుండి దుద్దేనపల్లి గ్రామానికి తన స్కూటీ పైన వెళ్తుండగా మార్గమధ్యంలో చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మనపల్లి దాటిన తర్వాత ఒక గుర్తు తెలియని వ్యక్తి తన వెనుక వైపు నుంచి వచ్చి మహిళ యొక్క బండిని ఆపి పెట్రోల్ అయిపోయింది అని చెప్పి మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు తెంచుకొని పారిపోయినాడని ఇచ్చిన దరఖాస్తు మేరకు చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం చిగురుమామిడి ఎస్.ఐ. డి. సుధాకర్ కానిస్టేబుల్ అహ్మద్ భాషా, యాసిన్ కలిసి చుట్టుపక్కల ప్రాంతాల్లో నేరస్థుడి కొరకు గాలిస్తున్న సందర్భంలో కీలకమైన సమాచారం రావడంతో ఈరోజు చిగురుమామిడి బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పద స్థితిలో ఉన్న వ్యక్తిని పట్టుకొని విచారించగా హుస్నాబాద్ కు చెందిన అతని పేరు కాటం. మహేష్ అని తెలిపి నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఆన్లైన్ గేమ్ కి అలవాటు



పడి అప్పుల పాలు కావడంతో అప్పులు తీర్చాలన్న ఉద్దేశంతో ఎలాగైనా ఈజీగా డబ్బులు సంపాదించాలి అని ఆలోచిస్తున్న క్రమంలో హుస్నాబాద్ నుండి ఒక మహిళ ఒంటరిగా బైక్ పైన వెళ్లడం గమనించి ఆమె వెనకాల బొమ్మనపల్లి వరకు రావడం జరిగింది. బొమ్మనపల్లి దాటిన తర్వాత రోడ్డు నిర్మానుష్యంగా ఉండడం, రోడ్డుపైన ఎలాంటి వ్యక్తుల కదలికలు లేకపోవడంతో మహిళ మెడలో పుస్తెలతాడు టెంపుకొని ఆమెను నెట్టివేసి దుద్దెనపల్లి వైపు పారిపోవడం జరిగింది. అనంతరం తన ఇంటికి వెళ్లి భయం భయంగా ఎవరికి తెలియకుండా అనుమానం రాకుండా తన దొంగిలించినటువంటి బంగారు గొలుసు ఇంటి ముందర గల చెట్ల లో దాచి పెట్టాడు. ఈరోజు కరీంనగర్ లో అమ్మడానికి వెళ్తుండగా పట్టుకోవడం జరిగింది. నేరస్తుని వద్ద నుండి దొంగిలించుకొని వెళ్లిన 15 గ్రాముల బంగారు గోలుసును, దొంగతనానికి ఉపయోగించిన బైక్ ను స్వాధీనం చేసుకున్నాము.

**యువతకు పోలీస్‌ల సందేశం:** ఆన్లైన్, సోషల్ మీడియా, కు అలవాటు కావడం, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి దొంగతనాలకు పాల్పడుతున్నారు. కావున సోషల్ మీడియాకు సాధ్యమైనంత దూరంగా ఉంటూ ఆన్లైన్ లో చూపించే చెడు ప్రవర్తన అలవాటు చేసుకుని జీవితాన్ని నాశనం చేసుకుని, కుటుంబానికి భారంగా మారకూడదని కోరుతున్నాం. నేరస్తుడిని పట్టుకోవడంలో కృషి చేసిన చిగురుమామిడి ఎస్సై డి.సుధాకర్, కానిస్టేబుళ్లు అహ్మద్ పాషా, హసన్ లను సిఐ. శశిధర్ రెడ్డి అభినందించారు.

# భక్తుల కొంగు బంగారం : శ్రీ భక్త మార్కండేయ దేవాలయం

### నేటి నుంచి ఐదు రోజులు బ్రహ్మోత్సవాలు

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని నడి బొడ్డున ఉన్న శ్రీ భక్త మార్కండేయ దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ ఆలయం జిల్లా కేంద్రంలో దివ్య క్షేత్రంగా వెలుగుతుంది. 46వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని పద్మ శాలి సేవా సంఘం, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. కాగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ మాత, శ్రీ భక్త మార్కండేయుడు, శ్రీ సీతారామంజనేయ స్వామి, దత్తాత్రేయుడు, గణపతి స్వామి, హనుమాన్ స్వామి, కొలువై ఉన్నారు. నిత్యం భక్తులు ఈ ఆలయానికి వస్తూ పూజలు నిర్వహిస్తూ మొక్కలు చెల్లించుకోవడంతో ఆలయం కిటకిటలాడుతూ ఉంటుంది. అయితే ఆదివారం నుంచి ఈ నెల 17వ తేదీ గురువారం వరకు ఆలయంలో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలను వేద బ్రామ్మణుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు. మొదటి రోజు ఆదివారం రోజున గణపతి పూజ, పుణ్యాహవాచనం, శ్రీ గాయత్రి మాతకు షోడశ ఫలరసాభిషేకం, లింగతోభద్రదేవతల స్థాపన, సా"5:00గం"లకు



అంకురారోపన, ధ్వజారోహణంతో పాటు సోమవారం ఉ"7:05ని" లకు స్థాపిత దేవతలపూజ ఉ. 11:41 ని. లకు వృషభలగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సా. 5:00 గం. లకు అగ్ని ప్రతిష్ఠాపన, స్థాపిత దేవత హవనం బలిహారణం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ, అనంతరం మరుసటి రోజు మంగళవారం ఉ. 9:00 గం. లకు రుద్రాభిషేకం, రుద్రస్వాహాకార హవనం, సా. 5:00 గం. ల నుండి పంచసూక్త హవనం కార్యక్రమంతో పాటు బుధవారం ఉ. 8:00 గం. లకు మూలమంత్ర హవనం, సాయంత్రం వేదసదస్సు, కార్యక్రమం కాగా గురువారం పాడ్యమి రోజున ఉ. 8: 00 గం. ల నుండి స్థాపిత దేవతరాధన, హవనము, బలిహారణం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ, సా. 7:00 గం.లకు నాగబలి, ధ్వజా అవరోహణం, పల్లకిసేవ, మహదాశీర్వచనం కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తుందని పద్మశాలి సేవా సంఘం ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఐదు రోజుల పాటు వేడుకలు బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ప్రధాన అర్చకులతో పాటు, శ్రీ తిగుళ్ల విష్ణు శర్మ, ఆంజనేయ శర్మ, ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల వేడుకలు నిర్వహించనున్నారు.

### గాయపడిన బిజెపి నాయకులను పరామర్శించి,

# భరోసా ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

**నర్మెట ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** స్థానిక మండల కేంద్రంలో గురువారం రోజున బీజేపీ నాయకుల పై టిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిలో గాయపడి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్, బిజెపి నాయకులు శాతెల్లి రాజు, ధరావత్ వినోద్ పొలు రాజు లను శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ గారు ఆస్పత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మాట్లాడుతూ.... ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని దాడులు బిజెపికి కొత్త కాదని తెలంగాణలో ఎడున్నరేళ్లుగా నిరంకుశ పాలన సాగుతోందని ప్రజాప్రతినిధులే ఎమ్మెల్యేలు దగ్గరుండి టిఆర్ఎస్ గుండాలకు తాగిపిచ్చి తినిపిచ్చి కర్రలు ఆయుదాలిచ్చి బిజెపి కార్యకర్తలపై ఉసిగొల్పుతున్నారని బీజేపీ నాయకులపై కార్యకర్తలపై హత్యాయత్నం చేస్తున్నారని దానిలో భాగంగానే నర్మెట్టలో దాడులు చేశారని బీజేపీ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని ఇలాంటి వాటికి భయపడి పారిపోయే పార్టీ కాదని సిద్ధాంతం కోసం ఉగ్రవాదులను నక్సలైట్లను ఎదుర్కొన్న దమ్మున్న కార్యకర్తలని మేము కూడా దాడులు చేయడం మొదలు పెడితే బిస్తర్ కట్టాల్సిందేనని హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలు భయపడాల్సిన పని లేదని బీజేపీ



ఎదుగుదలను జీర్ణించుకోలేక తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ముఖ్యమంత్రి అలాగే ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు దాడులు చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల్లో చైతన్యం వచ్చిందని, వారు మార్పు కోరుకుంటున్నారన్నారు. బీజేపీ నాయకులపై దాడులు చేయడానికి టిఆర్ఎస్ లీడర్లకి ప్రభుత్వం లైసెన్స్ లు ఇచ్చింది అన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల దాడులు జరిగిన ముఖ్యమంత్రి మాత్రం స్పందించలేదు.తెలంగాణ రాష్ట్రంలో దాడులు ఆనవా యితీగా మారాయన్నారు. నిన్న జనగామ సభలో కేసీఆర్ మాట్లాడుతూ బీజేపీ నాయకులను నశం చేస్తాం అన్నాడంటే ఇంకా రాష్ట్రంలో దాడులను ప్రోత్సాహం ఇస్తున్నడని రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్లో లేదని అన్నారు. టిఆర్ఎస్ గుండాలు దాడులు చేస్తుంటే పోలీసులు దాడులు చేసిన వారిపైన కేసులు నమోదు చేసి అరెస్టు చేయకుండా సినిమా చూసినట్టు చూస్తున్నారని మండి పడ్డారు. పరామర్శించిన వారిలో శాసన పక్ష సభ్యులు గోషామహాల్ ఎమ్మెల్యే రాజా సింగ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ ఎన్ రెడ్డి, సాగర్ రెడ్డి, ఉడుగుల రమేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కోటి తదితరులు ఉన్నారు.

# మరొకసారి మోసపూరిత వాగ్దానంగా మిగిల్చవద్దు

### మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్

**జనగామ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జనగామ జిల్లా సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి జనగామ జిల్లాకు మెడికల్ కళాశాల, (స్టే) ఘనపూర్ డిగ్రీ కళాశాల, పాలకుర్తి డిగ్రీ కళాశాలను తక్షణమే మంజూరు చేయాలని, వాటిని మరొక మోసపూరిత వాగ్దానాలుగా మిగల్చకుండా చూడాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర నాయకులు రాగల్ల ఉపేం దర్ మాదిగ జిల్లా ఇంచార్జి పైసా రాజశేఖర్ మాదిగలు అన్నారు. శనివారం జనగామ జరిగిన విద్యార్థుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నీ నమ్మే పరిస్థితి లేదని, దళిత ముఖ్యమంత్రి కానుంచి మొదలు కొంటే జనగామ జిల్లా మెడికల్ కాలేజీ వరకు జరిగిన పరిణామాలన్ని మోసపూరిత వాగ్దానాలుగానే మిగిలిపోయాయని, జనగామ జిల్లాకు 100% మెడికల్ కళాశాలను మంజూరు చేస్తా, నేనే కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తా అని హామీ ఇచ్చి నేటి వరకు అది అమలుకు నోచుకోలేదని, ప్రభుత్వం మంజూరి చేసిన మెడికల్ కళాశాలల ప్రకటనల్లో కూడా జనగామకు చోటు కల్పించకుండా నాడు అన్యాయం చేశారని గుర్తుచేశారు. మళ్ళీ అదే ధోరణి కాకుండా చూడాల్సిన అవసరం ఉన్నదని, నిన్న జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగం ప్రకారం ఇచ్చిన హామీలు జనగామ జిల్లాకు మెడికల్ కళాశాల, స్టేషన్ ఘన్‌పూర్ డిగ్రీ కళాశాల, పాలకుర్తి డిగ్రీ కళా శాలలను కూడా మరొక మోసపూరిత వాగ్దానాలుగా మిగల్చకుండా తక్షణమే వాటిని మంజూరు చేసి ఇచ్చిన మాటకు కట్టుబడాలని నిర్లక్ష్యం చేయకుండా జి.ఒ. జారీ చేయాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు అనేక అంశాలపై హామీలు ఇచ్చారని ఎన్నికల సందర్భంగా మీరు ఇచ్చిన హామీలను గుర్తు చేసుకొని ఆ హామీ లన్నింటినీ నెరవేర్చాలని అన్నారు. జనగామ పూర్తిగా వెనుకబడిన



ప్రాంతమని దానిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. జనగామ పోరుగడ్డ, ఉద్యమానికి ఊపిరిని ఊదిన గడ్డని, నాటి సాయుధ రైతాంగ పోరాటం కానుండి మొదలుకుంటే నేటి తొలి,మలిదశ తెలంగాణ పోరాటాల్లో, అనేక సామాజిక అస్తిత్వపు హక్కుల ఉద్యమ పోరాటాలల్లో ముందువరుసలో నిలబడ్డ చరిత్ర కలిగిన ప్రాంతమని, రవాణా పరంగా అన్ని ప్రాంతాలకు కేంద్రమని, దానిని పూర్తిగా దత్తత తీసుకొని మరొక సిరిసిల్ల, మరొక సిద్దిపేటగా మార్చాల్సిన బాధ్యత కెసిఆర్ మీద ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా జిల్లాలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరించడం, విద్యార్థి నేతలను, ఉద్యమకారులను, జెఏసి బాధ్యులను, రాజకీయ పక్షాలను అరెస్ట్ చేసి నిర్బంధంలో ఉంచడం దారుణమని ఖండించారు. మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రంలో ఉన్న అపరిష్కృత సమస్యలను తక్షణమే నెరవేర్చాల్సిన బాధ్యత పాలకుల మీద ఉన్నదని గుర్తుచేశారు. విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో జిల్లాకు సముచిత స్థానం కల్పించాలని, ఇండస్ట్రియల్ కారిడార్ ను, కళ్లెం టెక్స్టైల్ పార్క్, (స్టే) ఘనపూర్ లెదర్ పార్క్, జిల్లా స్థాయి అంబేద్కర్ భవన్, మండలాల్లో జూనియర్ కళాశాలు,స్టడీ సర్కిల్స్, తదితర హామీలను నెరవేర్చాలని కోరారు. భారత రాజ్యాంగం ఉన్నతమైనదని, అలాంటి రాజ్యాంగాన్ని అవమానించేలా కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని,జనగామ జిల్లాకి ఇచ్చిన హామీలను నెరవేర్చి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటును అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు చెరుపల్లి కుమార్ మాదిగ, బొట్ల మహేష్ మాదిగ,ఇనుముల అనిల్ మాదిగ, నరేష్ మాదిగ, శోభన్ మాదిగ, ఉదయ్ మాదిగ, ప్రదీప్ మాదిగ, ప్రవీణ్ మాదిగ,చందు మాదిగ, బాబు మాదిగ, నర్సింహా మాదిగ, కరుణాకర్ మాదిగ, ఉమేష్ మాదిగ, మహేందర్ మాదిగ, రమేష్ మాదిగ, క్రాంతి మాదిగ, కరుణాకర్ మాదిగ, సురేష్ మాదిగ, నిఖిల్ మాదిగ, నాగరాజు మాదిగ, ప్రశాంత్ మాదిగ, యాకుబ్ మాదిగ, సాంబ రాజ్ మాదిగ తదితరులు ఉన్నారు.

# పాఠశాల వసతులపై నివేదిక ఇవ్వండి

**జనగామ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జిల్లాలోని పాఠశాలలను అధికారులు ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించే అవసరాల మేరకు వసతులు కల్పించే విధంగా నిధులు కేటాయింపు కొరకు వాస్తవ నివేదికలు అందజేయాలని రాష్ట్ర విద్యాశాఖ, రాష్ట్ర వైద్య శాఖల మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తన్నీరు హరీష్ రావు లు ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మన ఊరు మన బడి కార్యక్రమం, వ్యాక్సినేషన్ తదితర అంశాలపై ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలను క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాధాన్యత పనులను గుర్తించి చేపట్టేందుకు సమగ్ర నివేదిక రూపొందిస్తామని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య తెలిపారు. జిల్లాలో 508 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని 35 884 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పన కొరకు చేపట్టవలసిన పనులను క్షేత్ర స్థాయిలో గుర్తించి నివేదిక అందజేస్తామన్నారు. అందుకొరకు ముందస్తుగా మండల స్థాయిలో ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పీటీసీలు



సహకారంతో అధికారులచే కమిటీలు ఏర్పాటు చేస్తామని, పాఠశాల నిర్వహణ కొరకు ప్రాధాన్యత ఉన్న పనులను గుర్తించి నివేదిక రూపొందించి జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన పార్లమెంట్ సభ్యులు శాసన మండలి శాసనసభ్యులు జడ్పీ చైర్మన్ ఉన్నతాధికారులతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి వాస్తవ నివేదికను రూపొందించి త్వరితగతిన అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.... ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం విద్యాశాఖ మార్గదర్శక లు ప్రామాణికంగా తీసుకొని ని పాఠశాలలన్నీ ఒకే కలర్ కోడ్ తో ఉండేవిధంగా ప్రభుత్వ పాఠశాలలుగా త్వరితగతిన గుర్తించే విధంగా రంగులు వేయించాలన్నారు. వ్యాక్సినేషన్ కార్యక్రమం పై సమీక్షిస్తూ 100% పూర్తిచేయాలని బూస్టర్ డోసు కూడా త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రామ్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మహేందర్ పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల పట్ల కేంద్రం శీతకన్ను !

దక్షిణాది రాష్ట్రాల పట్ల ఉత్తరాధి నాయకులకు ఎలాంటి అభిప్రాయం ఉందో తెలియాలంటే, తెలుగు రాష్ట్రాల విభజన సమయంలో, ఆనాటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ఈ నాటి ప్రభుత్వం ఎలా తిరస్కరిస్తుందో చూస్తే తెలుస్తుంది. దేశంలో ఎంతో గర్వించే ఎన్నో సంస్థలు ఉన్నాయి. నాయకులు తెలుగు రాష్ట్రాలలో ఉన్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలకు నాయకత్వం వహించిన, వహిస్తున్న ఎంతోమంది తెలుగు వారే. ఐనా వారిని పట్టించుకొనే దిక్కులేదు. కారణం, ఉత్తరాధి పార్లమెంట్ సభ్యుల సంఖ్యా బలమే.సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. ఇకపోతే వివిధ సమస్యలపై ఇటు తెలంగాణ నుంచి కెసిఆర్ గట్టిగానే పోరాడుతున్నా..ఎపిలో మాత్రం నేతలు నిలదీయలేక పోతున్నారు. చంద్రబాబు, కెసిఆర్‌లు కేంద్రంతో సయోధ్యతో ఉన్నా కూడా లాభం చేకూరలేదు. కేంద్రం నిర్మాణాత్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తేసింది. విశాఖ స్టీల్ ఆందోళనకు ఏడాది అయినా పట్టించుకోలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి ఏమీ లేదు. ఆత్మనిర్భరభారత్ పేరుతో మోడీ పదేపదే మాటలు వల్లిస్తున్నా ప్రయోజనం శూన్యం అని తేలింది. కనీసం ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. ఈ క్రమంలో తాజాగా ముగ్గురితో కమిటీ వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ కమిటీ ఏం చేస్తుందో మున్ముందు తెలియనుంది. ఈ కమిటీకి ఉన్న అధికారాలు ఏమి ఉంటాయో చెప్పలేం. ఎందుకంటే ఇప్పటికే కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన ప్రయత్నం చేయలేదు. ఇప్పుడీ కమిటీ కూడడా కంటితుడుపు చర్యగా ఉంటుందనడంలో సందేహం లేదు. విభజన సమస్యల పరిస్కారం పేరుతో కమిటీ వేసినా..విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం వచ్చింది. తాజాగా కెసిఆర్ మోడీపై యుద్ధం ప్రకటించినా ఎంత పట్టుదలగా ఉంటారో తెలియదు. నిజానికి గత పార్లమెంట్ ఎన్నికల ముందే ఆయన ఈ ప్రకటన చేసినా ముందుకు కదలలేదు. దీనికి తోడు ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా పెద్దగా ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేస్తే..అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరించిందో అర్థం కావడం లేదు. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి, తెలుగుదేశం పార్టీలు పెద్దగా పోరాడలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో ఎనిమిదేళ్లు గడిపేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కేంద్రం విధానాలపై రాజీపడకుండా ఎపి నేతలు పోరాడలేక పోతున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న వైరుధ్యాల కారణంగా కేంద్రం లాభపడుతోంది. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు కూడా దీనికి ఒక కారణం. ఇకపోతే అధికారంలోకి రాకముందు జగన్ ఇచ్చిన అనేకానేక సమస్యలు ఆచరణకు నోచుకోవడం లేదు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడానికి, మూసేయడానికి వెనకాడలేదు. ఇప్పుడు జగన్ మోహన్‌రెడ్డి కూడా అదే పని చేస్తున్నారు. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేస్తున్నది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. అందువల్ల మౌలికమైన ఆర్థిక విధానాలలో ఇద్దరికీ తేడా లేదు. తెలుగు ప్రజల భావోద్రేకాలకు అనుగుణంగా విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానిముందుకు రావటం లేదు. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు



వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తికావస్తున్నా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోగా పొగపెట్టారు.

ప్రస్తుత సందర్భంలో నరేంద్రమోదీ ఇకముందు ఏదో చేస్తారనో ఆశలు పెట్టుకుంటే అంతే సంగతలు ఆయనను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాల భవిష్యత్ ఏమిటన్నది ఉమ్మడిగా చర్చించాల్సిన అవసరం ఉన్నది. మోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిదేళ్లు పూర్తి కావస్తోంది. అప్పటికీ ఇప్పటికీ ఆయన ధోరణి మారలేదు. తాను దేశ ఉద్ధరణకు అవతరించిన అపర మేధావిగా ప్రచారం చేసుకుంటున్నారు. కేంద్రమంత్రులు ఎందరు ఉన్నా వారంతా డమ్మీలే. అంతేగాకుండా అంతా నమో అంటూ స్మరించే స్థాయికి చేరుకునేలా చేశారు. తనకంటూ ఒక ప్రత్యేక అభిమాన భక్తగణాన్ని దేశవిదేశాల్లో రూపొందించుకోవడం లోనూ మోడీ విజయం సాధించారు. అందుకే మోదీని తీవ్రంగా విమర్శించేవారిని మించి ఆయనను గుడ్డిగా సమర్థించేవారు ఎక్కువగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీకి బలం తానే అన్న రీతిలో ఇప్పుడు పార్టీ పరిస్థితి తయారయ్యింది. మోదీ, ఆయన విధానాల పట్ల వ్యతిరేకత పెరుగుతున్నా దానిని ఆయన లెక్క చేయడం లేదు.

ఆర్థిక విధానాలు సవ్యంగా ఉన్నాయని, ధరలు అదుపులో ఉన్నాయని, నిరుద్యోగం నియంత్రణలో ఉన్నదని చెప్పేందుకు విపరీతమైన ప్రచారాలు వివిధ రూపాల్లో సాగుతున్నాయి. మోదీ నిరంకుశ, ఏకపక్ష విధానాల వల్ల దేశ సమస్యలే కాదు..ఉభయ తెలుగు రాష్ట్రాలకు కూడా సమీప దూరంలో పరిష్కారం అవుతాయనడానికి లేదు. ప్రధానమంత్రి సమాఖ్య స్ఫూర్తితో పనిచేస్తున్నారనడానికి లేదు. రాష్ట్రాలను గౌరవిస్తున్నానని చెప్పుకోవడం మినహా వారిని గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు ఎప్పుడూ కొనసాగిస్తుంటారు. మోదీ ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు కేంద్ర ఏజెన్సీలను అప్పుడప్పుడూ ప్రయోగి స్తూనే ఉంటారు. ఇలాంటి ఆలోచనా ధోరణితో ఉన్న నేత మోడీ. ఇకముందు కూడా ఇలాగే ఉంటారు. తను చేయాలనుకున్నదే చేస్తారు. చెప్పదల్చుకున్నదే చెబుతారు. నోట్లరద్దు బాధలు, జిఎస్టీ వాతలు, పెట్రోదరల బాధలు, గ్యాస్ మంటలు అయనకు పట్టవు. అలాగే దేశ ప్రజల సమసల్యు పెద్దగా పట్టించుకోరు. అలాగే ఉభయ రాష్ట్రాల సమస్యలను కూడా పట్టించుకుంటారన్న నమ్మకం కూడా లేకుండా పోయింది. అందుకు ఈ ఎనిమిదేళ్ల కాలమే నిదర్శనం. అందువల్ల ఇరు రాష్ట్రాల నేతలు బాగా ఆలోచించి ముందుకు సాగాల్సిన సమయమిది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# కోతి సందేహాలు

ఒక కోతి బంగారు కడియాన్ని అందుకుని పరుగుతీసింది . దాని వెంబడి పది మంది వ్యక్తులు కర్రలతో పరుగు తీశారు. అడవి సమీపిస్తుండగానే దూరం నుండి దాన్ని గమనించిన ఒక కుందేలు "కోతి బావా! ఆ వస్తువును విసిరివేయి. అది నీ వద్ద ఉంటే నీ ప్రాణానికే ప్రమాదం" అని అంది. కోతి వెంటనే దానిని పడవేసింది .వారు దాన్ని తీసుకుని వెళ్ళిపోయారు.

కుందేలు "కోతి బావా! నీవు అలా ఆ వస్తువులను దొంగతనంగా ఎత్తుకొని రావడం చాలా తప్పు "అని అంది. "ఇకముందు అలా చేయను "అంది కోతి.

మరొకసారి కోతి ఒక వంద రూపాయల నోట్ల కట్టను పట్టుకొని పరుగుతీసింది. దారిలో ఐదుగురు వ్యక్తులు ఆ నోట్ల కట్టను చూసి కర్రలతో దాని వెంబడి పడ్డారు. అప్పుడు కోతి కుందేలు చెప్పినట్లు ఆ నోట్ల కట్టను దారిలో విసిరేసింది .అది తీసుకొని వారు వెళ్ళిపోయారు. అప్పుడు కుందేలు గమనించి "కోతి బావా! మళ్లీ నోట్లకట్టను దొంగతనంగా ఎత్తుకొని వచ్చావా "అని అంది. అప్పుడు కోతి "లేదు.లేదు



.అది నాకు దారిలో దొరికింది" అని అంది . "నీవు ఎత్తుకొని వచ్చినవి చాలా విలువైన వస్తువులు. అందుకే వారు నీ వెంబడి పడ్డారు.మనకు పనికి రాని వస్తువులను మనం తేకూడదు" అని అంది. "ఓహెూ ! అలాగా"! అంది కోతి .

మరొకసారి కోతి రెండు పెద్ద మామిడి పండ్లు చెట్టు కింద పడడం చూసి వాటిని పట్టుకుని వచ్చింది. అప్పుడు కూడా ఇద్దరు వ్యక్తులు కర్రలతో దాని వెంబడి పడ్డారు .వెంటనే అది వాటినికూడా దారిలో పడవేసి కుందేలు వద్దకు వచ్చి "మొదటి రెండు చాలా విలువైన వస్తువులని చెప్పావు. సరే .అవి ఎలాగూ మనకి పనికిరావు. కానీ మనకు పనికి వచ్చే మామిడి పండ్ల కొరకు కూడా వారు వెంబడిపడ్డారు.ఇదేమిటీ"అని అంది. అప్పుడు కుందేలు నవ్వి " వారు చాలా ఆకలి మీద ఉన్నట్టున్నారు .ఆ సమయంలో అవి వారికి విలువైన వస్తువులే .ఎప్పుడైతే జనం నీ వెంబడి కర్రలతో పడతారో అవి వారికి విలువైన వస్తువులని భావించు" అని అంది.

ఇంకొకసారి కోతి తన బిడ్డతో ఒక గ్రామానికి వెళ్ళింది. అప్పుడు కొంతమంది పిల్లలు ఆ కోతి వెంబడి పడ్డారు. అప్పుడు కోతి వారిని కరుస్తానని బెదిరించింది. వారు పారిపోయారు. తిరిగి వచ్చిన కోతి కుందేలుతో " నా బిడ్డ నాకు చాలా విలువైనది. కొందరు పిల్లలు నా వెంబడి పడ్డారు .అందుకే నేను వారిని కరవబోయాను "అని అంది. అప్పుడు కుందేలు నవ్వి" నీవు చేసింది చాలా తప్పు. వారు నీ బిడ్డను చూడటానికి వచ్చారు .వారంతా కల్లాకపటం లేని పసిపిల్లలు .వారికి నిన్ను చూస్తే వినోదం. నీవు, నీ బిడ్డ చేసే వింత చేష్టలు వారికి నవ్వు పుట్టిస్తాయి. అందుకే వారు నీ వెంబడి పడ్డారు. వారిని నీవు కరవవద్దు.నీ పైన దాడి చేయడానికి వారి చేతిలో కర్రలు లేవుగా !"అని అంది ."ఓహెూ! కుందేలు మామా! ఇప్పుడు నా సందేహాలు తీరాయి. వారిని నేను కరవనులే! నేను నా బిడ్డకు ఆకస్మికంగా ఏదైనా దెబ్బ తగిలి గాయం అయితే నేను కూడా ఎంతో బాధ పడతాను కదా! ఏ తల్లి హృదయమైనా ఒక్కటే. నేను వారి పిల్లలను కరిస్తే నాలాగే వారి తల్లిదండ్రులు కూడా ఎంతో బాధ పడతారు. నా బిడ్డ గురించి నాకు ఎంత ఆందోళనగా ఉంటుందో వారి పిల్లల గురించి వారికి కూడా ఎంతో ఆందోళన ఉండటం సహజం. నేను ఇకముందు నీవు చెప్పినట్లు దూరం నుండే వారికి వినోదం కలిగిస్తాను లే" అంటూ తన బిడ్డతో సహా చెట్టు పైకి ఎక్కింది.

సంగనభట్ల చిన్న రామ కిష్టయ్య, ధర్మపురి.
9908554535.

# సీసీకెమెరాలతో సులువుగా నేరాల గుర్తింపు

## కేసుల పరిష్కారంలోనూ కీలకంగా ఫుటేజి

## నిందితుల పట్టివేతలో తోడ్పడుతున్న దృశ్యాలు

## శాంతి భద్రతల పరిరక్షణలోనూ ముఖ్య భూమిక

హైదరాబాద్,ఫిబ్రవరి12 : శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. అందుకే వీటిని ఏర్పాటుచే చేసేందుకు హైదరబద్ సహా అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. ఇకపోతే హైదరాబాద్‌లో ఏర్పాటవుతున్న సెంట్రల్ కమాండ్ కంట్రోల్ కార్యాలయం ద్వారా అన్ని జిల్లాలను అనుసంధానం చేస్తారు. అప్పుడు జిల్లాల్లో కూడా ఎప్పుడు ఏం జరిగినా ఇట్టే పసిగట్టే అవకాశం ఉంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఇప్పుడు కేసుల విచారణ కూడా సులువుగా మారింది. దీంతో ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటవుతున్నాయి. అలాగే కొందరు ఔత్సాహికుల ద్వారా కూడా ఏర్పాటు చేయిస్తున్నారు.

ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. కేసులను పసిగట్టి కూపీ లాగడంలోనూ బాగా పనికి వస్తున్నాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని డీజీపీ మహేందర్ రెడ్డి కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగినామని మహేందర్ రెడ్డి తెలిపారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదన్నారు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయని డీజీపీ తెలిపారు.

అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ కృషి చేస్తున్నది. దానికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తున్నది. దేశంలోనే తెలంగాణ పోలీసింగ్‌కు మంచి గుర్తింపు కూడా వచ్చింది. దానిని కాపాడుకుంటూ మరింత పేరుపొందేలా, ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది. కేసులను ఛేదించడంలో ఇవి ఎంతగానో తోడ్పడ్డాయి. గతంలో అనేకానేక కేసులను సిసి కెమెరాల ద్వారా పరిష్కరించారు.

# తెలంగాణ ఏర్పాటులో సుష్మా కీలక పాత్ర

## సుష్మా స్వరాజ్ మద్దతు తోనే తెలంగాణ బిల్లు ఆమోదం

## ఫిబ్రవరి 14... సుష్మా స్వరాజ్ జయంతి

తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో సుష్మా స్వరాజ్ కీలకపాత్ర పోషించారు. ఆమె జన్మదిన సందర్భంగా సుష్మా పాత్ర గురించి ఒక్కసారి మననం చేసుకుందాం.

2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. తెలంగాణ బిల్లుకు సభలో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. దీంతో సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ, సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని చెప్పారు.

దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే, స్పీకర్ మీరాకుమార్ ఈ పద్ధతికి ఒప్పుకునేలా కనిపించారు. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హెూం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు.

లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హెూదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరఫున జైపాల్ రెడ్డి ప్రసంగించారు. బిల్లును ప్రవేశపెట్టిన హెూం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే.

ఈ సందర్భంగా ఆ నాడు తెలంగాణ బిల్లపై సుష్మా స్వరాజ్ ప్రసంగం ఇలా ఉంది..

"ధన్యవాదాలు అధ్యక్ష జీ. ఆంధ్రప్రదేశ్ పునర్‌నిర్మాణ బిల్లును ఆమోదం కోసం ఇప్పుడే హెూం మంత్రి ప్రవేశపెట్టారు. మా పార్టీ తరపు నుంచి ఆ బిల్లుకు మద్దతు ఇచ్చేందుకు నేను నిలబడ్డాను. ఈ బిల్లుకు మేం మద్దతు ఇవ్వటమే కాదు. ఇది పాసయ్యేలా ఓట్లు కూడా వేస్తాం. ఎందుకంటే ఇది మా విశ్వసనీయతతో ముడిపడిన విషయం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు బిల్లును తీసుకొస్తే, బీజేపీ మద్దతు ఇచ్చి దాన్ని ఆమోదించేలా చేస్తుందని పార్లమెంటు బయట, పార్లమెంటు లోపల, తెలంగాణలోను, తెలంగాణ వెలుపల కూడా మేం ఎన్నోసార్లు డిమాండ్ చేశాం.

అంతే కాదు, ఒకవేళ కేంద్ర ప్రభుత్వం కనుక బిల్లును తీసుకురాకపోతే, మా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో తెలంగాణను ఏర్పాటు చేస్తాం అని కూడా హామీ ఇచ్చాం. అధ్యక్ష జీ.. మీరే సాక్షి. మీరు ఇదే స్థానంలో కూర్చున్నారు. నేను ఇక్కడి నుంచే మాట్లాడాను. తెలంగాణ కోసం ఆత్మాహుతి చేసుకుంటున్న పిల్లలకు విజ్ఞప్తి చేస్తూ తెలుగులో చెప్పాను. 'తెలంగాణ కోసం బలిదానం వద్దు. తెలంగాణ చూడటానికి బతకాలి. బతకాలి' అని. ఇప్పుడు ఈ బిల్లు వారి స్వప్నాలను సాకారం చేసేందుకు వచ్చింది. ఇప్పుడు దీన్ని వ్యతిరేకించి ఆ పిల్లల పట్ల విశ్వాస ఘాతుకానికి ఎలా పాల్పడతాం?




కాబట్టే, మొత్తం విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నప్పటికీ మేం నిలబడి ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. ఎందుకంటే తెలంగాణ ఏర్పడాలన్న ఆ పిల్లల స్వప్నం నిజం కావాలని. నేను కొన్ని విషయాలను రికార్డుల్లోకి తీసుకురావాలనుకుంటున్నాను. నా తొలి ఫిర్యాదు కాంగ్రెస్ అధిష్టానంపైన. సోనియా జీ నావైపు చూడటం లేదు. కానీ, ఆమె సభలోనే ఉన్నారు. నా తొలి ఫిర్యాదు మీమీదే సోనియా జీ. తెలంగాణ ఇస్తామని 2004లో మీరు వాగ్దానం చేశారు. 2014 వచ్చింది. మీ ప్రభుత్వం తొలి దఫా(2004-2009)లో ఏమీ చేయలేదు. రెండో దఫా (2009-2014)లో సైతం, 15వ లోక్‌సభ చివరి సమావేశం, చివరి వారంలో మీరు బిల్లును తీసుకొచ్చారు. 21వ తేదీన సమావేశాలు ముగుస్తాయి. ఈరోజు 18. కేవలం మూడు రోజులే మిగిలి ఉన్నాయి.

మీరు విషయాన్ని లాగుతూ, లాగుతూ.. ఇక్కడి దాకా తీసుకొచ్చారు. ఎలా తీసుకొచ్చారంటే.. మీ పార్టీ వాళ్లు కూడా దీన్ని అంగీకరించట్లేదు. మీరు మీ పార్టీ వాళ్లనే ఒప్పించలేకపోయారు, మీరు మీ మంత్రులనే ఒప్పించలేకపోయారు, మీరు మీ ముఖ్యమంత్రిని కూడా ఒప్పించలేకపోయారు. అధ్యక్ష జీ, ఏ సభా ఇలాంటి దృశ్యం చూసి ఉండదు. ప్రధానమంత్రి సభలో కూర్చుని ఉన్నారు. ఆయన మంత్రిమండలిలోని సభ్యుడు వెల్‌లో నిలబడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సభలో కూర్చుని ఉన్నారు. అయినా ఫర్వాలేదంటూ ఆ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు. ఆ పార్టీ ముఖ్యమంత్రి ధర్నాలో కూర్చున్నారు.

ప్రధానమంత్రి క్యాబినెట్‌లో బిల్లును ఆమోదిస్తే.. వాళ్ల ముఖ్యమంత్రి దాన్ని వ్యతిరేకించి వెనక్కి పంపించారు. ఇలాంటి దృశ్యాలను ఈ సభలో చూస్తున్నాం. అధ్యక్ష జీ మేం కూడా మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశాం. అద్వాణీజీ ఇప్పుడు సభలో లేరు. కానీ, అప్పుడు ఆయన హెూం శాఖ మంత్రి. ఆయన హయాంలోనే మూడు రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఒక్క రక్తపు చుక్క కూడా చిందలేదు. ఒక్క క్షణం కూడా సభలో అశాంతి లేదు. పూర్తి శాంతి, ఉత్సాహాలతో మూడు రాష్ట్రాల ఏర్పాటు జరిగిందని సుష్మా స్వరాజ్ చెప్పారు.

తెలంగాణ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ కూడా తెలంగాణకే చెందాలి. కానీ, మాకు కూడా న్యాయం చేయండి' అని. న్యాయం కోసం వాళ్లు ఏం కోరుకుంటున్నారు? హైదరాబాద్‌లో రూ.1500 కోట్ల మిగులు ఆదాయం ఉంటే దాంతో తెలంగాణకు మేలు జరుగుతుంది. మరి కోస్తాంధ్ర, రాయలసీమకు జరిగే నష్టాన్ని ఎవరు పూడ్చుతారు? దాన్ని కేంద్ర ప్రభుత్వమే పూడ్చాలి. హెూం మంత్రి హామీతో ఇది నెరవేరదు. నిధులు ఇచ్చే ఏర్పాటు చేయండి. వారి నష్టాన్ని పూడ్చే మాట చెప్పండని ఆమె గట్టిగా వాదించారు.

ఆగస్టు 6వ తేదీ రాత్రి సుష్మా స్వరాజ్ మృతి చెందిన సందర్భంగా, తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... "కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ మృతి పట్ల సంతాపం ప్రకటిస్తున్నాను. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఆమె ఇచ్చిన మద్దతును తెలంగాణ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. చిన్నమ్మా, మీ ఆత్మకకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. అంటూ ట్విటర్ ద్వారా సుష్మాకు నివాళులర్పించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# రామానుజుల సంకల్ప బలం..సహస్రాబ్ది

హైదరాబాద్,ఫిబ్రవరి12( : రామానుజుల బృహన్మూర్తిని, ఇక్కడి మహాహోమక్రతువు వైభవాన్ని చూసిన పారవశ్యంలో శ్రీగణపతి సచ్చిదానంద స్వామి నోట వెలువడిన వాక్కు ఓ సత్యాన్ని ఆవిష్కరించింది.

సహస్రాబ్దిని జీయర్ స్వామివారే సంకల్పించినా - సాక్షాత్తూ ఆ రామానుజులే కచ్చితంగా అనుకొనివుంటారు. భువినుంచి మన మధ్యకు దిగి రావాలని...! మనతోనే వుండాలని..! మనం చేస్తున్నాం కనుక ఇదింత గొప్పగా జరగడం లేదు... స్వయంగా ఆ భగవద్రామానుజులు రావాలనుకున్నారు కనుకే ఈ అద్భుతం ఇంత జగదానందకారకంగా సాగుతోందని సచ్చిదానంద స్వామి చెప్పింది అక్షరాలా నిజమని పిస్తోంది... ఆ యతిరాజే మన జీయర్ స్వామిలోకి ఆవాహితుడై, ఈ మహా సంరంభాన్ని స్వయంగా, ఇంత వైభవంగా జరిపిస్తున్నారేమో..! లేకుంటే 108 దివ్యదేశాలు ఒకచోట కొలువు తీరడమేమిటి? వాటిలో నిత్య కైంకర్య వ్యవస్థను పర్యవేక్షించేందుకా అన్నట్టు, వారే విరాట్రూపం ధరించి మధ్యలో విశాల భద్రవేదిపై ఆసీనులు కావడమేమిటి? ఎక్కడెక్కడిదేవదేవుళ్లనో ఒక్కచోటికి చేర్చినట్టు, ఎవరిదారిన వారు చీలికలై పోతున్న మనల్ని కూడా కలిపి, ఈ వసుధనే ఏక కుటుంబంగా మార్చేందు కేనేమో ఇంత వైభవంగా, మహోజ్వల దివ్యసుందర సువర్ణమూర్తిగా సాక్షాత్కరిస్తున్నారు ఆ జగదాచార్యులు...రామానుజాచార్యుల వారు.

# విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

మొదటిపేజీ తరువాయి..

ఈ నెల 17న చర్చలకు రావాలని రాష్ట్రానికి కేంద్ర హోం శాఖ ఆహ్వానం పంపించింది. కేంద్ర హోం శాఖ జాయింట్ సెక్రటరీ నేతృత్వంలో ఏపీ, తెలంగాణ ఉన్నతాధికారులతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసింది. త్రిసభ్య కమిటీలో ఏపీ నుంచి ఎస్ఎస్ రావత్, తెలంగాణ నుంచి రామకృష్ణా రావు ఉన్నారు. ఈ నెల 17న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై 9 అంశాలపై చర్చ జరుపుతారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని పార్లమెంట్‌లో వైఎస్సార్‌సీపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన విషయం తెలిసిందే. ఇటీవలే ప్రధాని నరేంద్రమోదీని కలిసి ఏపీ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని ప్రధాని మోదీకి ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలుమార్లు విజ్ఞప్తి చేసిన సంగతి విదితమే. ప్రత్యేక హోదా ఇవ్వాలని వైఎస్సార్ కాంగెస్ పార్టీ చాలా రోజులుగా డిమాండ్ చేస్తూ వస్తోంది. జనవరి మొదటివారంలో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని మోదీని కలిసి ఏపీ ప్రత్యేక హోదాతో పాటు, రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. త్రిసభ్య కమిటీ ఎజెండాలో 9 అంశాలు ఇలా ఉన్నాయి. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ విభజన, ఏపీ- తెలంగాణ మధ్య విద్యుత్ వినియోగ సమస్యపై పరిష్కారం, పన్ను అంశాలపై తలెత్తిన వివాదాల పరిష్కారం, రెండు రాష్ట్రాలలకు సంబంధించిన బ్యాంకులో ఉన్న నగదు, డిపాజిట్లు, ఏపీఎస్‌సీఎస్‌సీఎల్, టీఎస్‌సీఎస్‌సీఎల్ మధ్య నగదు ఖాతాల విభజన, ఏపీ-తెలంగాణ మధ్య వివిధ వనరుల పంపిణీ, ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన 7 జిల్లాలకు ప్రత్యేక గ్రాంట్లు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రెండు రాష్ట్రాలకు సంబంధించిన పన్ను రాయితీలు ఉన్నాయి. అయితే అంతలోనే ప్రత్యేక హోదా అంశాన్ని అజెండా నుంచి కేంద్రం తొలగించింది. ప్రత్యేక హోదా, రెవెన్యూ లోటు అంశాలను తొలగిస్తూ లేఖ రాసింది. విభజన కమిటీ అజెండాలో ఏపీ ప్రత్యేక హోదా, రెవెన్యూ లోటు లేదని తెలిపింది. మొదట ఇచ్చిన సర్క్యులర్‌లో ఎనిమిదో అంశంగా ప్రత్యేక హోదా ఉంది. హోదా అంశాన్ని తొలగిస్తూ కేంద్రం మరో సర్క్యులర్ విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారానికి ముగ్గురు సభ్యులతో కేంద్ర హోంశాఖ కమిటీ ఏర్పాటు చేయనుంది. ఎజెండాలో సవరణలు చేస్తూ రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ లేఖ రాసింది. 9 అంశాల నుంచి 5 అంశాలకే కేంద్ర హోంశాఖ పరిమితం చేసింది. త్రిసభ్య కమిటీ ఎజెండాలో ఏపీ ప్రత్యేక హోదా, రెవెన్యూ లోటు లేదని తెలిపింది. వెనుకబడిన జిల్లాకు నిధులు, పన్ను రాయితీలను కేంద్రం తొలగించింది. ఇదిలావుంటే ప్రత్యేక హోదా కేవలం ఏపీకి సంబంధించిన అంశమని బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు. కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ.. రెండు రాష్ట్రాల అధికారులతో చర్చలు జరుపుతుందని తెలిసిందన్నారు. ఏపీ ప్రత్యేక హోదా, రిసోర్స్ గ్యాప్‌పై చర్చ ఉంటుందని వార్తలు వచ్చాయని, ఇదే అంశంపై కేంద్రహోంశాఖ అధికారులతో మాట్లాడటం జరిగిందని జీవీఎల్ తెలిపారు. కేంద్ర హోంశాఖ నిర్వహించే సమావేశంలో ప్రత్యేక హోదా.. ఇతర అంశాలపై చర్చలేదని అధికారులు చెప్పారని పేర్కొన్నారు. ఏపీకి సహాయం అందించేందుకు ప్రధాని మోదీ సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. కేంద్రం హోంశాఖ ఏర్పాటు చేసిన కమిటీ కేవలం రెండు రాష్ట్రాల మధ్య.. ఆర్థికపరమైన అంశాలను మాత్రమే పరిష్కరిస్తుందని జీవీఎల్ తెలిపారు.

### భారత అంతర్గత వివాదాల్లో జోక్యం

# సహించం

మొదటిపేజీ తరువాయి..

ఈ వివాదంపై కర్ణాటక హైకోర్టు విచారణ జరుపుతోందని, పరిపాలన, ప్రజాస్వామిక అంశాలకు సంబంధించిన సమస్యలను భారత దేశ రాజ్యాంగ నిబంధనావళి పరిశీలించి, పరిష్కరిస్తుందన్నారు. భారత దేశ అంతర్గత వ్యవహారాలపై ప్రేరేపిత వ్యాఖ్యలు సరికాదని చెప్పారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో, భారత దేశ అంతర్గత వ్యవహారాలపై ప్రేరేపిత వ్యాఖ్యలు సరికాదని తెలిపింది. కర్ణాటకలోని కొన్ని విద్యా సంస్థల్లో డ్రెస్ కోడ్‌కు సంబంధించిన వివాదం న్యాయ పరిశీలనలో ఉందని, ఆ రాష్ట్ర హైకోర్టు విచారణ జరుపుతోందని తెలిపింది. భారత దేశ రాజ్యాంగ నిబంధనావళి, యంత్రాంగం ద్వారా ఈ సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొంది. భారత దేశ రాజ్యాంగ నిబంధనావళి, యంత్రాంగం, అదేవిధంగా ప్రజాస్వామిక లక్షణాలు, వాతావరణం, రాజ్య పరిపాలనలకు అనుగుణంగా వీటికి పరిష్కారం దొరుకుతుందని తెలిపింది. భారత దేశం గురించి తెలిసినవారు ఈ వాస్తవాలను సరైన విధంగా అర్థం చేసుకోగలరని తెలిపింది. మెరికా ఏమన్నదంటే...అంతర్జాతీయ మత స్వేచ్ఛకు సంబంధించిన అమెరికా రాయబారి రషద్ హుస్సేన్ ఇచ్చిన ట్వీట్‌లో, మతపరమైన దుస్తులను ఎంపిక చేసుకునే సామర్థ్యం కూడా మత స్వేచ్ఛలో భాగమేనని తెలిపారు. పాఠశాలల్లో హిజాబ్‌ను నిషేధించడం మత స్వేచ్ఛను ఉల్లంఘించడమేనని, మహిళలు, బాలికలను అణగదొక్కడమేనని ఆరోపించారు. హుస్సేన్ ఓ ఇండియన్-అమెరికన్. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి షా మహమూద్ ఖురేషీ స్పందిస్తూ, ముస్లిం బాలికలకు విద్యను నిరాకరించడం ప్రాథమిక మానవ హక్కుల ఉల్లంఘన అని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎంఈఏ ఈ వివరణ ఇచ్చింది. కర్ణాటక హైకోర్టు గురువారం ఇచ్చిన తాత్కాలిక ఆదేశాల్లో పాఠశాలల్లోని తరగతి గదుల్లో మతపరమైన వస్త్రాలను ధరించవద్దని తెలిపింది. హిజాబ్, కాషాయ కండువాలు, జెండాలు వంటివాటిని తరగతి గదుల్లో ధరించరాదని చెప్పింది. విద్యా సంస్థలను తిరిగి తెరవాలని, విద్యార్థులను తరగతులకు అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఉడిపిలో ప్రారంభంతరగతి గదుల్లో ముస్లిం విద్యార్థినులు హిజాబ్ ధరించడంపై నిషేధం విధిస్తూ కర్ణాటకలోని ఉడిపి జిల్లా, కుందపూర్ ప్రీ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ రుద్రగౌడ గత ఏడాది డిసెంబరులో ఆదేశాలు జారీ చేశారు. తరగతి గదుల్లో విద్యార్థుల మధ్య సమానత్వం కోసం ఈ ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆరుగురు విద్యార్థినులు హిజాబ్ ధరించి తరగతులకు హాజరయ్యేందుకు ప్రయత్నించగా, వారిని పాఠశాల యాజమాన్యం వారించింది. ఈ వివాదం పెద్దది కావడంతో ఇతర వర్గాల విద్యార్థులు కాషాయ కండువాలతో తరగతులకు హాజరయ్యేందుకు ప్రయత్నించారు. ముస్లిం విద్యార్థినులకు మద్దతుగా కొందరు నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో సమానత్వాన్ని దెబ్బతీసే, సమగ్రతకు విఘాతం కలిగించే, ప్రజా శాంతిని భంగపరిచే వస్త్రాలను ధరించరాదని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

## హిజాబ్ వివాదం వెనక ఐఎస్ఐ

**ఇంటిలిజెన్స్ గుర్తించినట్లు జాతీయ మీడియా కథనం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12: కర్ణాటకలో ప్రారంభమైన హిజాబ్ వివాదం వెనుక పాకిస్థాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు నిఘా సమాచారాన్ని ఉటంకిస్తూ జాతీయ మీడియా తెలిపింది. నిషేధానికి గురైన ఖలిస్థానీ ఉగ్రవాద సంస్థ సహకారంతో ఈ వివాదాన్ని మరింత రాజేయాలని ఐఎస్ఐ ప్రయత్నిస్తోందని నిఘా నివేదికలు వెల్లడిస్తున్నాయని పేర్కొంది. జాతీయ మీడియా కథనాలను బట్టి, భారత దేశంలో హిజాబ్ రిఫరెండాన్ని ఐఎస్ఐ ప్రోత్సహిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో నిఘా నివేదికలనుబట్టి తెలుస్తోంది. ఈ వివాదాన్ని మరింత రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తోంది. దర్యాప్తు సంస్థలు, పోలీసులు దీనిపై దృష్టి సారించాలని ఇంటెలిజెన్స్ బ్యూరో తెలిపింది. భారత దేశ వ్యతిరేక శక్తులు చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నుతో చేతులు కలిపి, 'ఉర్దూయిస్థాన్' ఏర్పాటు కోసం డిమాండ్ చేసే అవకాశం ఉంది. రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలతో ఉర్దూయిస్థాన్ కావాలంటూ వీరు డిమాండ్ చేయవచ్చునని పేర్కొంది. భారతీయ ముస్లింల కోసం గురుపత్వంత్ సింగ్ విడుదల చేసిన వీడియో సందేశంలో రెచ్చగొట్టేందుకు ప్రయత్నించాడు. ఉర్దూయిస్థాన్ ఏర్పాటు కోసం ఉద్యమ నిర్వహణకు నిధులు ఇస్తామని, కార్యక్రమాలను నిర్వహిస్తామని భారతీయ ముస్లింలకు భరోసా ఇచ్చాడు. హిజాబ్ రిఫరెండం కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఎ÷-లాట్‌పాం స్క్రీన్‌షాట్స్, ఇమేజెస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దేశంలో మతపరమైన అశాంతిని రెచ్చగొట్టేందుకు గురుపత్వంత్ ప్రసంగాలను వాడుకుంటున్నారు.

### మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన

# కలెక్టర్ రవి

మొదటిపేజీ తరువాయి..




హాస్టల్ వసతి వంటి పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్.లత, జగిత్యాల ఆర్.డి.ఓ., ఆర్డీ మాధురి, ఆర్%డ%బి ఈఈ శ్రీనివాస్, మెడికల్ అధికారులు, టి.ఎస్.ఎం.ఎస్.ఐ.డి.సి. అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

### పారిశ్రామికవేత్త రాహుల్ బజాజ్

# కన్నుమూత

- సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు
- బజాజ్ మృతికి కేసీఆర్ సంతాపం



ముంబై,ఫిబ్రవరి12: ప్రముఖ పారిశ్రామికవేత్త, బజాజ్ గ్రూప్ మాజీ చైర్మన్ రాహుల్ బజాజ్ (83) మృతి చెందారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మధ్యాహ్నం మరణించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. పారిశ్రామికవేత్త రాహుల్ బజాజ్ అంత్య క్రియలు ఆదివారం నిర్వహిస్తారు. ఆయకు ఇద్దరు కొడుకులు రాజీవ్ బజాజ్, సంజీవ్ బజాజ్, కూతురు సునయన కేజ్రీవాల్ ఉన్నారు. గతేడాది ఏప్రిల్ 30 నుంచి బజాజ్ ఆటో నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, చైర్మన్‌గా వైదొలిగారు. ప్రస్తుతం గ్రూప్ చైర్మన్ ఎమిరస్‌గా ఉన్నారు. కొద్దికాలంగా న్యూమోనియా, గుండె సంబంధ ఆరోగ్య సమస్యలతో రాహుల్ బజాజ్ బాధ పడుతున్నారు. నెల రోజులుగా దవాఖానలో చికిత్స పొందుతున్నారని రూబీ హాల్ క్లినిక్ మేనేజింగ్ ట్రస్టీ పర్వేజ్ గ్రంట్ చెప్పారు. 1938, జూన్ 10న జన్మించారు. 40 ఏండ్లకు పైగా బజాజ్ గ్రూప్ చైర్మన్‌గా రాహుల్ బజాజ్ సేవలందించారు.రాజ్యసభ సభ్యుడిగానూ పని చేశారు. పారిశ్రామిక రంగంలో ఆయన సేవలకు గుర్తింపుగా 2001లో కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేసింది. బజాజ్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భారత పారిశ్రామిక రంగంలో రాహుల్ బజాజ్ అనేక సేవలనందించారని సీఎం గుర్తు చేశారు. రాహుల్ బజాజ్ మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఆటోమొబైల్ రంగ అభివృద్ధికి దేశ వ్యాపర వాణిజ్య రంగానికి రాహుల్ బజాజ్ చేసిన కృషి గొప్పదన్నారు. బజాజ్ స్కూటర్ వంటి ఉత్పత్తులు దేశ ప్రజా జీవనంలో భాగస్వామ్యం అయ్యాయన్నారు. ‘హమారా బజాజ్‘ అనేది వ్యాపార వాణిజ్య నినాదమే అయినప్పటికీ, అది భారత జాతిని, ఉత్పత్తి రంగంలో స్వీయ అస్తిత్వ విధానం దిశగా చైతన్య పరిచిందని సీఎం అన్నారు. రాహుల్ బజాజ్ సామాజిక బాధ్యత కలిగిన జాతీయ వాద వ్యాపర వేత్తగా సీఎం పేర్కొన్నారు. రాహుల్ బజాజ్ మరణం, దేశీయ పారిశ్రామిక రంగానికి తీరని లోటని సీఎం విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సర్కారు స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం బోధనకు అనుమతులు

**ఉత్తర్వులు జారీ చేసిన పాఠశాల విద్యాశాఖ**

హైదరాబాద్,ఫిబ్రవరి12: తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కొన్ని సర్కారు పాఠశాలల్లో తెలుగు మీడియం బోధనతో పాటు ఇంగ్లీష్ మీడియం బోధనకు అనుమతులు లభించాయి. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నప్పటికీ.. పూర్తి స్థాయిలో అన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన లేదు. తాజాగా తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియం సెక్షన్‌కు కూడా అనుమతి ఇస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన ఉత్తర్వులు జారీ చేశారు.



# ప్రపంచంలోనే 8వ అద్భుతం

### వివక్షకు తావులేని సమాజం కోసం కృషి

**రామానుజాచార్యుల చరిత్ర నేటితరానికి స్ఫూర్తి**

**యువత ఆయన ఆదర్శాలతో ముందుకు సాగాలి**


**దివ్యసాకేతం దర్శించుకున్న ఉపరాష్ట్రపతి**

**కేంద్రమంత్రులు, దత్తాత్రేయ, చిరంజీవి తదితరుల రాక**

**నేడు ముచ్చింతల్‌కు రానున్న రాష్ట్రపతి కోవింద్**



హైదరాబాద్,ఫిబ్రవరి12: వివక్షలకు తావులేని సమ సమాజ నిర్మాణంలో రామానుజుని ఆదర్శాలు సమాజానికి దిశానిర్దేశంచేస్తాయని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. వారి ఆదర్శాలను యువత అర్థం చేసుకుని, నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. నేటి యువల ఇలాంటి మహానుభావుల గురించి తెలుసుకుని సామాజిక సేవలో కొంతం సమయాన్ని వెచ్చించాలన్నారు. హైదరాబాద్ ముచ్చింతల్ లో ఏర్పాటు చేసిన 216 అడుగుల రామానుజాచార్యుల వారి విగ్రహాన్ని ఉపరాష్ట్రపతి సందర్శించారు. 1000 సంవత్సరాల క్రితమే అంటరానితనం, వివక్షలకు తావులేని సమాజాన్ని ఆకాంక్షించి సమానత్వ సాధన కోసం కృషి చేసిన భగవద్రామానుజుల వారు ఆధ్యాత్మికవేత్తగానే గాక, సామాజిక సంస్కరణాభిలాషిగా సమాజంపై చెరగని ముద్ర వేశారన్నారు. భగవంతుడు అందరివాడు అంటూ శ్రీ రామానుజుల వారు ప్రవచించిన విశిష్టాద్వైతం ప్రపంచానికి నూతన మార్గంలో దిశానిర్దేశం చేసిందన్న ఉపరాష్ట్రపతి, అలాంటి మహనీయుని అతిపెద్ద విగ్రహాన్ని ముచ్చింతల్‌లో నెలకొల్పడం వారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటడమే గాక, వారి స్ఫూర్తిని ముందుతరాలకు అందజేయగలదన్నారు. సమతా ప్రతిమ ఏర్పాటులో విశేష కృషి చేసిన చిన్నజీయర్ స్వామి వారికి, భూమిని విరాళంగా ఇచ్చిన మైహోమ్ అధినేత జూపల్లి రామేశ్వరరావుకి, రామానుజ సహస్రాబ్ది కమిటీ సహా ఈ కార్యక్రమంలో భాగస్వాములైన వారందరికీ ఉపరాష్ట్రపతి అభినందనలు తెలిపారు. రామానుజుల వారు గురువు కోసం సాగించిన అన్వేషణ ఈతరం యువతకు స్ఫూర్తిదాయకమన్న ఉపరాష్ట్రపతి, ప్రస్తుత వేగవంతమైన జీవన శైలిలో గురువు ప్రాధాన్యతను గుర్తించే దిశగా వారి జీవితం నుంచి నేర్చుకోవలసిన అంశాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. 18 పర్యాయాలు నడిచి వెళ్ళి, ఎన్నో శ్రమలకోర్చి సంపాదించుకున్న అష్టాక్షరి మంత్రాన్ని సమాజం కోసం, సామాన్య జనావళి కోసం బహిర్గతం చేసి, విద్య అందరికీ.. విజ్ఞానం అందరిదీ అని చాటిన వారి స్ఫూర్తి ఆదర్శనీయమైనదని తెలిపారు. రామానుజుని బాటలో గురువులు, ఆచార్యులు, ఆధ్యాత్మికవేత్తలు సామాన్యులకు మరింత చేరువ కావాలని, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతమైన సమాజాన్ని ఆకాంక్షించిన రామానుజుల వారు గురువు విషయంలోనే గాక, శిష్యుల విషయంలోనూ అదే ఆదర్శాలను కొనసాగించారని తెలిపారు. అంటరానితనం అమానుషమని శాసనం చేసిన రామానుజుల వారు, వారిని తిరుక్కులత్తార్ అని సంబోధించారన్న ఉపరాష్ట్రపతి, మహాత్ముడు సూచించిన హరిజన పదంలోనూ ఇదే స్ఫూర్తి దాగి ఉందన్నారు. అంతేకాకుండా మహాత్ముడు ఎంతో ఇష్టపడే వైష్ణవ జనతో గీతం కూడా రామానుజుల స్ఫూర్తితో రచించినదేనని పేర్కొన్నారు. స్పందనస్త్రీ విద్య విషయంలో వెయ్యేళ్ళ క్రితమే రామానుజుల వారు ఆచరణాత్మక ఆలోచన విధానాన్ని తెలియజేశారన్న ఉపరాష్ట్రపతి, బేటీ బచావ్ బేటీ పఢావ్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం దీన్ని ఆచరణలో చూపించడం అభినందనీయమన్నారు. గడచిన ఏడేళ్ళలో బాలికల జననాల నిష్పత్తి 19 పాయింట్లు పెరగడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ఆయన, స్వాతంత్య్రం వచ్చిన ఇన్నేళ్ళ తర్వాత కూడా స్త్రీ విద్య గురించి, మహిళా సాధికారత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పరిస్థితులు ఏర్పడడం విచారకరమన్నారు. ఇలాంటి వివక్షలకు అతీతమైన సమాజాన్ని నిర్మించేందుకు యువత ముందుకు రావాలని సూచించారు. స్వచ్ఛభారత్ అభియాన్, జల్ జీవన్ మిషన్, సౌభాగ్య, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక కేంద్ర ప్రభుత్వ పథకాల్లోని సబ్ కా సాత్, సబ్ కా వికా, సబ్ కా విశ్వాస్ నినాదం వెనుక రామానుజుల వారి ఆలోచనలతో పాటు, అంత్యోదయ స్ఫూర్తి కనపడుతుందని తెలిపారు. సమతా విగ్రహాన్ని సందర్శన స్థలంగానే గాకుండా, రామానుజాచార్యుల వారి చరిత్రను, సందేశాలను తెలియజేసే విధంగా గ్యాలరీను ఏర్పాటు చేయడం, వేదిక్ డిజిటల్ లైబ్రరీలకు రూపకల్పన చేయడం మంచి ఆలోచన అన్న ఉపరాష్ట్రపతి, వీటి ద్వారా ఆధ్యాత్మిక స్ఫూర్తి పరిఢవిల్లడమే గాక, మన సంస్కృతి ? సంప్రదాయాల పరిరక్షణ సాధ్యమౌతుందని ఆకాంక్షించారు. ఇదే కేంద్రంలో ఆధ్యాత్మికతతో పాటు తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే విధంగా, భాషాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే బావుంటుందని జీయర్ స్వామివారికి ఉపరాష్ట్రపతి సూచించారు. విగ్రహ నిర్మాణంలో రామేశ్వరరావు కృషిని అభినందించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర వినియోగదారులు వ్యవహారాల సహాయ మంత్రి అశ్విని చౌబే, శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్నజీయర్ స్వామి, ప్రధాన ట్రస్టీ రామేశ్వరరావు, సినీ నటులు చిరంజీవి, శ్రీ రామానుజ సహస్రాబ్ది కమిటీ అధ్యక్షులు జి.వి. భాస్కర్ రావు, జియ్యర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ అధ్యక్షులు సి.లక్ష్మణరావు, దివ్యసాకేతం అధ్యక్షులు కె.వి.చౌదరి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముచ్చింతల్‌లో 11వ రోజు రామానుజచార్యుల సహస్రాబ్ది ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీరామానుజ సహస్రాబ్ది వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ హైదరాబాద్ రానున్నారు. ముచ్చింతల్ లో జరుగుతున్న రామానుజ సహస్రాబ్ది సమారోహంలో పాల్గొననున్నారు. ముచ్చింతల్‌లోని భద్రవేదిలోని మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన 120 కిలోల రామానుజాచార్యుల బంగారు విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారు. ముచ్చింతల్ దివ్యక్షేత్రంలో రామ్ నాథ్ కోవింద్ దాదాపు రెండుగంటల పాటు గడపనున్నారు.. శ్రీరామానుజాచార్యుల స్వర్ణ విగ్రహ ఆవిష్కరణ అనంతరం రామానుజ చార్యుల (సమతా మూర్తి) భారీ విగ్రహాన్ని సందర్శించి, ఆడిటోరియంలో ప్రసంగించనున్నారు.



నేడు (ఫిబ్రవరి 13వ తేదీ) మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో జీయర్ ఆశ్రమానికి వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి భద్రతా దృష్ట్యా ట్రాఫిక్ పై సైబాబాద్ పోలీసులు ఆంక్షలు విధించారు. ఆదివారం (ఫిబ్రవరి ) మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ముచ్చింతల్ శ్రీ రామానుజ జీయర్ ఆశ్రమం వైపు భారీగా రావద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతి సాయంత్రం హెలికాప్టర్‌లో బయలుదేరి బేగంపేటకు, అక్కడ నుంచి రోడ్డుమార్గంలో రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. రాత్రికి అక్కడే బసచేస్తారు. మరుసటి రోజు ఉదయం 10.30 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళతారు.

# కంటోన్మెంట్‌లోనూ ఉచిత మంచినీటి పథకం అమలు

**కంటోన్మెంట్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కేంద్రం**
**రహదారులు మూసేసి ఇబ్బందులు పెడుతున్నారు**
**పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటీఆర్ శ్రీకారం**

హైదరాబాద్,ఫిబ్రవరి12: కంటోన్మెంట్‌లోనూ ఉచిత మంచినీటి పథకం అమలు చేస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంటును అభివృద్ధి చేస్తుండగా, కేంద్రం అడ్డుకుంటు న్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి దారులను మూసేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. సికింద్రాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శ్రీకారం చుట్టారు. సనత్‌నగర్ నియోజకవర్గంలోని రసూల్‌పురాలో నాలా అభివృద్ధి పనులకు, పాటిగడ్డలో మోడ్రన్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌కు మంత్రి శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం పేదలకు పట్టాలు ఇవ్వడంలేదని చెప్పారు. రోడ్లు వేస్తామంటే స్థలం ఇవ్వడం లేదని విమర్శించారు. కంటోన్మెంట్‌లో రోడ్లను మూసేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కంటోన్మెంట్‌లో ఉచిత మంచి నీటి పథకం అమలు చేస్తున్నామన్నారు. పేదలకు పట్టాలు ఇవ్వకుండా కేంద్రం అడ్డు పడుతోందని విమర్శించారు. కొత్త రోడ్లు వేద్దామన్నా, నాలాలు డెవలప్ చేద్దామన్న కేంద్రం సహకరించడం లేదని తెలిపారు. రాజకీయ లబ్ది కోసం ప్రజల ప్రయోజనాలకు ఆటంకం కలిగించొద్దన్నారు. కలిసి వచ్చి కంటోన్మెంట్ అభివృద్ధికి సహకరించాలని మంత్రి కేటీఆర్ కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్నదని వెల్లడించారు. నగరంలో ప్రశాంత వాతావరణం ఉన్నదని తెలిపారు. కుల మతాలతో సంబంధం లేకుండా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కోసం పది లక్షల మంది ఆగబిడ్డలకోసం రూ.8421 కోట్లు ప్రభుత్వం వెచ్చించిందన్నారు. పాటిగడ్డ ఫంక్షన్ హాల్‌ను వచ్చే దసరాకి ప్రారంభించు కుందామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి తలసాని తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాలలో పారిశుద్ధ్య పనులను మెరుగుపర్చాలి

### - మున్సిపల్ ఛైర్పర్సన్ బోగ శ్రావణి

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పారిశుద్ధ్య పనులను మెరుగు పర్చాలని జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్ అధికారులకు సూచించారు. జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగంపై మున్సిపల్ ఛైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్లలో నుండి చెత్త సేకరణ తడి, పొడి చెత్త వేరు వేరుగా తీసుకోవాలని సూచించారు. జగిత్యాల పట్టణంలో పారిశుద్ధ్య పనులను మెరుగుపర్చాలన్నారు. డ్రైనేజీలన్ని శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్, పట్టణమంతా పిచికారి చేయాలన్నారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఛైర్పర్సన్ శ్రావణి అధికారులకు సూచించారు. పట్టణంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులపై ఛైర్పర్సన్ ఆరా తీశారు. సమీక్ష సమావేశంలో కౌన్సిలర్లు జంబర్తి రాజ్ కుమార్, కోరే గంగమల్లు, చంద్ పాషా, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలా ఎల్లం, రాము, హెల్త్ అసిస్టెంట్ శంకర్, జవాన్లు పాల్గొన్నారు.



పచ్చునూరు గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు రమ్మని కరీంనగర్ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ను ఆహ్వానించిన గ్రామసర్పంచ్, కమిటీ సభ్యులు



జనగామ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలంగాణ సాంస్కృతిక సారథి, కవి, గాయకుడు జనగామ శంకర్ కలం నుండి జాలువారిన "జన చైతన్య రాగం" గేయసంపుటిని అందజేశారు



## ముత్తిరెడ్డి జన్మదిన వేడుకలు

**జనగామ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జనగామ శాసన సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ కార్యాలయంలో ముత్తిరెడ్డి సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా పాల్గొన్న జనగామ నియోజకవర్గ ఆర్డినేటర్ గుజ్జ సంపత్ రెడ్డి, నీలం రామ్ మనోహర్, ఎం.డి అన్వర్, తిప్పారపు విజయ్ కుమార్, ఎం.డి అబ్బాస్, ముస్త్యాల దయాకర్, పండుగ నరేష్ సంహాద్రి, మల్లికార్జున్, ఉల్లెంగుల సందీప్, రాజ్ కుమార్, సేవాసంస్థ సభ్యులు



మెటుపల్లి మండలం రాజేశ్వర్ రావు పేటలో ఇటీవల పాత్రికేయుడు నోముల రమేష్ రెడ్డి తండ్రి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన భాజపా కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ వెంకట్


## జడ్పీ చైర్పర్సన్ నివాసములో ఎల్లమ్మ జోగు సంబరాలు

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల వెల్దుర్తి గ్రామ గీత పారిశ్రామిక సంఘం ఆద్వర్యంలో ఎల్లమ్మ జోగు సంబరాల్లో భాగంగా జిల్లా జెడ్పి ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ నివాసంలో జోగు ఎత్తడం జరిగింది. అనంతరం ఎల్లమ్మ తల్లికి ఓడు బియ్యం సమర్పించి దివేనలు తీసుకున్న జెడ్పీ ఛైర్పర్సన్ దంపతులు దావ వసంత సురేష్



## కెసిఆర్ ప్రసంగం ఉత్తర కుమార ప్రగల్భాలు

**జనగామ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ జనగామ సభలో మాట్లాడిన తీరు ఊకదంపుడు ఉపన్యాసాలు, ఉత్తర కుమార ప్రగల్భాలు తప్ప అందులో ఏ మాత్రం పసలేదని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం జనగామ సిఎం సభపై ఆయన ప్రకటన విడుదల చేశారు. సభ కోసం వచ్చిన జనాన్ని డబ్బులు ఇచ్చిన తరలించారు తప్ప స్వచ్ఛందంగా ఎవరూ రాలేదని, కనీసం మేకలగట్టు భూదాన్ భూముల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. 2 సంవత్సరాల క్రితం మీటర్ల ప్రస్తావన వస్తే ఇప్పుడు దాని గురించి మాట్లాడి అసందర్భంగా తెలంగాణ సమాజాన్ని ముఖ్యమంత్రి పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ధనిక రాష్ట్రం అని చెబుతున్న ముఖ్యమంత్రి తెలంగాణలో అన్ని ప్రభుత్వ శాఖల్లో చేసిన పనులకు కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని, వాటి పైన శ్వేత పత్రం ఇచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రంలో ఒక్కొక్క డిపార్ట్మెంట్ లో వివిధ పనులకు నాలుగైదు సార్లు టెండర్లు పిలిచినా పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చునని, రాష్ట్రంలో 26.000 రైతు వేదికలు కట్టిన వాటికి బిల్లులు చెల్లించక సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న పరిస్థితులను చూశామని,రైతు వేదికలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని, ముఖ్యమంత్రి ఒక రోజు పర్యటన కోసం కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు. పన్నెండు వందల కోట్ల రూపాయల కరెంట్ బిల్లులు మాఫీ చేసి 24 గంటల విద్యుత్ ఉచితంగా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అప్రకటిత కరెంటు ఇచ్చి రైతులను ఇబ్బందుల పాలు చేస్తుంది రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు పంట వేసుకునే స్వేచ్ఛ కూడా రైతులకు లేదు ఒకసారి వేయమని ఒకసారి వద్దని రైతులను ఇబ్బందికి గురి చేసిందని, ఉన్న భూములను కూడా అమ్ముతూ భవిష్యత్ తరాలకు అభివృద్ధి కి భూములు లేకుండా చేస్తున్నారని అన్నారు. స్థానికేతరుడు ఎమ్మెల్యే కావడం వల్లనే మన ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రతాపరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.



## భాజపాను నశింప చేస్తామని కెసిఆర్ పగటి కలలు

### - డాక్టర్ అరుట్ల దశమంత రెడ్డి

**జనగామ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** భాజపాను నశింప చేస్తామని కెసిఆర్ పగటి కలలు కంటున్నారని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అరుట్ల దశమంత రెడ్డి అన్నారు. జనగామ చౌరస్తాలో శనివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి జనగామ జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని, కార్యకర్తల రక్తం చిందించి వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంఘాలు ఉద్యమాల ద్వారా మెడికల్ కాలేజీ సాధించామని అన్నారు. ఇది భారతీయ జనతా పార్టీ కార్యకర్తల విజయమని ఆయన అన్నారు. కేసీఆర్ బహిరంగసభలో మాట్లాడిన భాష యావత్ తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉందని, ఇంతవరకూ ఏ ముఖ్యమంత్రులు మాట్లాడటం చూడలేదని అన్నారు. బాధ్యతారహితంగా సిఎం ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరేనని అన్నారు. ప్రసంగంలో పసలేదని, కూట్లె రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీస్తానని చెప్పిన సామెత గుర్తుకు వస్తుందని అన్నారు.

దేశ ప్రధాని మోడీని తరిమేస్తాం అనడం ఆయన నోటి దురుసుకు నిదర్శనమని అన్నారు. భాజపాను, కార్యకర్తలను నశింప చేస్తామని పగటి కలలు కంటున్నారని అన్నారు. కాళోజి చెప్పిన విధంగా ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే ప్రాంతం పొలిమేర్ల వరకు తరిమి కొట్టండి ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ఇదే ప్రాంతంలో పాతరేయండి అనే



స్ఫూర్తితో బీజేపీ కార్యకర్తలు పనిచేస్తున్నారని అన్నారు. తెలంగాణ ద్రోహుల పార్టీగా టీఆర్ఎస్ ను 2023 ఎన్నికల్లో పాత వేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరికొండ విద్యాసాగర్ రెడ్డి, ఉడుగుల రమేష్, బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌద రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బేజార్ బీరప్ప, పిట్టల సత్యం, పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ నర్మెట మండల అధ్యక్షులు ధరావత్ రాజు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మహిపాల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి కోట వినోద్, క్రాంతి బిజెవైఎం నాయకులు నవీన్, పోను రాజు, వినోద్, కీర్తి నరసయ్య పాల్గొన్నారు.

## మంత్రి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా సుదర్శన హెూమం

**కరీంనగర్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** ఆధ్యాత్మిక కార్యానురక్తులు, సాంప్రదాయ కార్యాచరణ ఆసక్తులు, రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో శనివారం ధర్మపురి క్షేత్రస్త దేవస్థానంలో ఘనంగా సుదర్శన హెూమం నిర్వహించారు. శనివారం రోజున



పరమ పవిత్రమైన "భీష్మ ఏకాదశి" సందర్భముగా లోక కళ్యాణార్థం రాష్ట్ర సంక్షేమశాఖా మాత్యులు కొప్పుల ఈశ్వర్, స్నేహాలత దంపతుల ఆధ్వర్యములో దేవస్థాన ఆవరణలోని శ్రీ శేషప్ప కళావేదిక ముందు శ్రీ సుదర్శన హెూమం, అనంతరం శ్రీ రమాసహిత సత్యనారాయయణ స్వామి వ్రత కార్యక్రమములు ఉదయం 7.30 గంటల నుండి కనివిని ఎరుగని రీతిలో భక్తజన సమక్షంలో ఉప ప్రధాన అర్చకులు నేరెల్ల శ్రీనివాసా చారి, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, ఆస్థాన వేద పండితులు రమేశ్ శర్మ, బొజ్జ రాజగోపాల్ శర్మ, అరుణ్ కుమార్, వామన్, ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భముగా సంక్షేమ శాఖ అమాత్యులు, వారి కుటుంబ సభ్యులను దేవ స్థానం పక్షాన కార్య నిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్ర ప్రసాదంతో సన్మానించి, లడ్డు పులిహెూరారార ప్రసాదం అందించడం జరిగినది. కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ హరిచరణ్ రావు, స్థానిక మున్సిపల్ ఛైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మెన్ ఇందారపు రామన్న, బుగ్గారం ఎంపీపీ బాదినేని రాజమణి, జెడ్పీటీసీ రాజేందర్, ధర్మపురి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎడ్ల బిట్టిబాబు, స్థానిక స్థానిక కౌన్సి లర్లు, ఎం.పి.టి.సి.లు, జెడ్.పి.టి.సి.లు, నియోజక



ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పాల్గొన్న సభ్యులందరికి మంత్రి కొప్పుల ఈశ్వర్ స్వయంగా శ్రీ స్వామి వారి లడ్డూ ప్రసాదంతో పాటు శ్రీ స్వామివారి శేషవస్త్ర ప్రసాదంతో సన్మానించడం జరిగినది. సాయంత్రం 5.00 గంటల నుండి శ్రీ శేషప్ప కళావేదికపై స్థానిక మహిళలు మరియు భక్తుల ఆధ్వర్యములో సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం ఘనంగా నిర్వహించడం జరిగినది. భీష్మ ఏకాదశిని పర్వదినాన్ని పురస్కరించుకుని తే శనివారం రోజున లోక కల్యాణార్థం ఉదయ7.30 గంటల నుండి మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులచే శ్రీ సుదర్శన హెూమం, శ్రీ సత్యనారా యణ స్వామి వారి వ్రతము, నిత్య కళ్యాణ ఆది కార్యక్రమాలు నిర్వహిస్తారు. 108 దంపతులు పాల్గొనే ప్రత్యేక కార్యక్రమాల కోసం దేవస్థానం ఆవరణలో గల శ్రీ శేషప్ప కళావేదిక ముందు హెూమగుండం తదితర ఏర్పాట్లు ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో పూర్తి అయినాయి. అనంతరం బ్రాహ్మణ సంఘ భవనంలో భోజనాదులకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## రాజ్యాంగంపై సి.ఎం. వ్యాఖ్యలపై బిజెపి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**జగిత్యాల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** రాజ్యాంగాన్ని మార్చాలంటూ కేసీఆర్ చేసిన విపరీతమైన కామెంట్లకు నిరసనగా బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా అధ్య



క్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రామకృష్ణ పీజీ కళాశాల నందు మేధావులు, రిటైర్డ్ ఉద్యోగులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ....అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ముఖ్యమంత్రి పదవి, కొడుకు మంత్రి పదవి, అల్లుడు మంత్రి పదవి, తోటి అల్లుడు కొడుకు రాజ్యసభ సభ్యత్వం, బిడ్డ ఎమ్మెల్సీ పదవులు అనుభవిస్తున్నారని, అంతేకాకుండా అంబేద్కర్ జయంతి, వర్ధంతి లకి కానీ పూలమాలలు సమర్పించిన దాఖలాలు లేవని, ముఖ్యమంత్రికి అంబేద్కర్ అంటే గౌరవం లేదని, అదే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి, కల్వకుంట్ల రాజ్యాంగాన్ని తీసుకురావాలను కుంటున్నారా? అని ప్రశ్నించారు.

రాజ్యాంగాన్ని మార్చాలన్న ఈ అహంకార పూరిత వ్యాఖ్యలను జిల్లా స్థాయిలో మేధావులతో చర్చ జరగాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, భవిష్యత్తులో మేధావులతో ఈ చర్చా కార్యక్రమం మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వేల పుస్తకాలు చదివినా అనే ముఖ్యమంత్రి కి రాజ్యాంగ మౌలిక స్వరూపం మార్చడం వీలు కాదని, కేవలం సవరణ మాత్రమే సాధ్యమని తెలియక పోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కో ఇంచార్జ్ మ్యాన మహేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల కృష్ణ హరి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు ఆలగుర్తి లక్ష్మీ నారాయణ స్వామి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేంటం జగదీష్, జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, జిల్లా కోశాధికారి దశరథ రెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, లింగంపేట రాజన్న యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చింత అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి క్షేత్రంలో ఈ నెల 16 నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు. పాల్గొన్న దేవస్థానం ఈఓ శ్రీనివాస్, జాతర కమిటీ అధ్యక్షులు ఓల్లెపు శంకర్ రాజు, ఉపాధ్యక్షులు అల్లకొండ చంద్రయ్య, పూజారి భైరబోయిన వెంకటయ్య

## రాహుల్ గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



**జనగామ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** ఉత్తరాఖండ్ ఎన్నికల ర్యాలీలో అస్సాం ముఖ్య మంత్రి హిమంత్ విశ్వ శర్మ ఎంపీ రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన, త్యాగాల చరిత్ర కలిగిన కుటుంబం రాహుల్ గాంధీ అని కొనియాడారు.

## జిల్లాలో జరిగే అవినీతి అక్రమాలు వెలికితీసి ప్రజా పోరాటం చేయాలి

**కరీంనగర్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జిల్లాలోని జరుగుతున్న అవినీతి అక్రమాలపై పోరాటం కోసం పలు అంశాలపై క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నతో హైదరాబాద్ క్యూ న్యూస్ ఆఫీస్ లో కలిసి చర్చించిన కరీంనగర్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ అఖిల్ పాషా. ఈ సందర్భంగా అఖిల్ పాషా మాట్లాడుతూ.... మల్లన్న దృష్టికి పలు అంశాలు అనగా జిల్లాలో నిరంతరం కొనసాకే అక్రమ దందాలు మరియు కొందరు ప్రభుత్వ ఉద్యోగులు చట్టవ్యతిరేకమైన పనులు చేసి లంచాలు తీసుకోవడం మరియు జిల్లాలో జరిగే అన్యాయలను వెలికి తీయాలని మల్లన్న అన్నారు.






కరీంనగర్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పంచమ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజున మహాపూర్ణాహుతి, చక్రతీర్థోత్సవం, వసంతోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ సతీ సమేతంగా పాల్గొన్నారు.

## సీ.ఏ.లో ఉత్తీర్ణత సాధించిన 'సుధారాణి'

**కోరుట్ల టౌన్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన విద్యార్థిని ఈగ సుధారాణి ప్రతిభ కనబరిచింది. పట్టణానికి చెందిన ఈగ సుధారాణి సీఎ కావాలనే పట్టుదలతో హైదరాబాద్ లో కోచింగ్ తీసుకుంది.తండ్రి అనారోగ్యంతో మరణించిన అధైర్య పడకుండా తల్లి రాధ వెన్ను తట్టి ప్రోత్సహించడంతో కష్టపడి చదివి పరీక్షల్లో రాణించింది. చార్టెడ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా గురువారం విడుదల చేసిన ఫైనల్ రిజల్ట్స్ లో సుధారాణి ఉండటం పట్ల తల్లి రాధ సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. సీఏ గా ఉత్తీర్ణత సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.





## టిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షునికి సన్మానం

**జనగామ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** టిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి ని సన్మానించిన తెరాస స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ మంద రమేష్, తెరాస స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ మంద రమేష్, జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల సారంగపాణి (చాగల్లు సర్పంచ్), బెల్దె వెంకన్న, రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నగరబోయిన యాదగిరి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు నరేష్ గౌడ్, నారాయణ గౌడ్, మహేష్ గౌడ్, ప్రదీప్, శ్రీనివాస్, మురళి, శేఖర్, ప్రశాంత్, సాగర్, మరియు గౌడ సంఘం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమమంలో పండ్ల పంపిణీ

**కరీంనగర్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు స్థానిక వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమం సందర్శించి పండ్లు మరియు, ఆహార పదార్థాలను ఇచ్చారు. విద్యార్థుల్లో దయ అనే గుణాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అయూబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల కరీంనగర్ ఏజీఎం చైతన్య రావు ప్రిన్సిపల్ అయూబ్ మరియు ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ ఎలిజబెత్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులపై సోషల్ మీడియా మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు

**కరీంనగర్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** అస్సాం ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అధినాయకులు రాహుల్ గాంధీ మీద సోషల్ మీడియాలో చేసిన అనుచిత వ్యాఖ్యలు దేశానికే తలవంపులు తెచ్చేలా ఉన్నాయనీ అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డీసీసీ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.... స్వాతంత్ర సమరయోదులు, జాతీయజెండాని, రాజ్యాంగాన్ని, మహాత్మగాంధీ, పండిట్ జవహర్ లాల్ నెహ్రూలను ఇప్పుడు కాంగ్రెస్ అధినాయకులను పదే పదే అవమానించే విధంగా వారి వ్యక్తిత్వాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం బీజేపీ నాయకులకు ఫాషన్ గా మారిపోయింది. వారికి దేశాభివృద్ధి చేసే తెలివితేటలు లేక ఇలా గత పాలకుల మీద పడి ఏడుస్తూ కాలాన్ని నెట్టుకొస్తున్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఇక ఉపేక్షించేది లేదు, మీ మీ వాడల్లో గ్రామాల్లో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలపండి. యువకులు విద్యార్థులు బీజేపీ శ్రేణుల మాయలో పడి మీ భవిష్యత్తును పాడుచేసుకోకండి అని హితవు పలికారు.





ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన రాజ్యాంగ మార్పు వ్యాఖ్యలపై భగ్గుమన్న కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ. కరీంనగర్ లో భారీ బైక్ ర్యాలీ.

# మన్నెగూడెం గ్రామంలో 16న 'ప్రతిమ మెగా హెల్త్ క్యాంప్'

**మేడిపెల్లి/కథలాపూర్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** ఈ నెల 16న మన్నెగూడెం గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్ తెలిపారు. శనివారం మన్నెగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం (హెల్త్ క్యాంప్) కు సంబంధించిన స్థల పరిశీలన ఏర్పాట్లను సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 న నిర్వహించే మెగా వైద్య శిబిరంలో అందించే ఉచిత వైద్య సేవలను గ్రామ ప్రజలతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కూడా సదివినియోగం చేసుకోవాలని కోరారు. ఇ హెల్త్ క్యాంప్ రెండు రోజులు నిర్వహిస్తామని రేడియాలజీ, మమ్మోగ్రఫి, టూ డి ఏకో, ఎక్స్రే, స్కానింగ్, గుండె సంబంధిత, రొమ్ము సంభందిత



వ్యాధులకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని, మొదటి రోజు ఓపి చూడబడిన పేషెంట్లకు తదుపరి పరీక్షలను రెండో రోజు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్, ఉప సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# పేద విద్యార్థులకు ఎన్నారై దంపతుల సాయం

## 60 మంది విద్యార్థులకు బూట్లు పంపిణీ

**ధర్మపురి ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** పెళ్లి రోజు ఈ సందర్భంగా ఆస్ట్రేలియా లో ఉంటున్న గుంటూరుకు చెందిన ఓ ఎన్నారై దంపతులు నిరుపేద విద్యార్థులకు బూట్ల పంపిణీ తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్ట్రేలియా లో ఉంటున్న గుంటూరు కు చెందిన సజ్జ నవీన్ కృష్ణ, మునుంద ప్రియ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పేదవారికి సాయం అందించాలని నిర్ణయించుకొని, తన ఫేస్ బుక్ మిత్రుడైన ధర్మపురి సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ ను సంప్రదించి తమ తరుపున పేదవారికి సాయం అందేలా చూడాలని కోరాడు. దాంతో, రమేష్ ధర్మపురి లోని న్యూ హరిజనవాడ లో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో పాటు పక్కనే ఉన్న అంగనివాడి విద్యార్థులకు బూట్లు పంపిణీ చేయడంతో పాటు



అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం చెరుకు రాజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, ఉపాధ్యాయులు బండి మహేష్, ఇందారపు రమాదేవి, అంగన్వాడి టీచర్ మాధవిలత లు పాల్గొన్నారు.




తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జీవో 317 సవరించాలని హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు దిగిన ఉపాధ్యాయుల ధర్నాలో పాల్గొన్న, ధర్మపురి చెందిన రాష్ట్ర అకాడమి కన్వీనర్ రొట్టె శ్రీనివాస్

# నారసింహుల రామస్వామి మరణం


## కళా రంగానికి తీరని లోటు - జనగామ కవులు కళాకారుల ఐక్య వేదిక



**జనగామ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** ప్రముఖ కవి, కళాకారులు ఏబీవీ హైస్కూల్ జనగామ టీచర్, జరసం సభ్యులు నారసింహుల రామస్వామి శనివారం మధ్యాహ్నం అనారోగ్యంతో వారి స్వగృహంతో మరణించారు. వారి మరణం కళా రంగానికి తీరని లోటు అని జనగామ కవులు కళాకారుల ఐక్య వేదిక అవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శనివారం పలువురు కవులు మాట్లాడుతూ.... కళాకారులుగా తెలంగాణ ఉద్యమ సమ యంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తూ ప్రజలలో స్వరాష్ట్ర పోరాట స్ఫూర్తిని రగిల్చారు. సామాజిక రుగ్మతలమీద అనేక పాటలు, కవితలు రాశారు. తుది శ్వాస వరకు కూడా తెలంగాణ కళాకారులుగా కళా కారుల కోటాలో ఎమ్మెల్సీ పదవి వస్తుందని ఆశించారు అని అన్నారు. వారి సంతాపం తెలిపినవారిలో ఐక్య వేదిక భాద్యులు జి. కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, రెడ్డి రత్నకర్ రెడ్డి, కోడం కుమారస్వామి, పానుగంటి రామ మూర్తి, సాంబరాజు యాదగిరి, జోగు అంజయ్య, సాదిక్ అలీ, పొట్టబత్తిని భాస్కర్, సోమనర్సింహాచారి, నక్క సురేష్, గడ్డం మనోజ్ కుమార్, గాదరి సుధాకర్, త్రిపురారి పద్మ, రేణుకుంట్ల మురళి, నిమ్మ జయపాల్ రెడ్డి, జంగ వీరయ్య, లగిశెట్టి ప్రభాకర్, గజవెల్లి శివాజీ, గజవెల్లి ప్రతాప్, గట్టగళ్ల సంజీవ, చిలుమోజు సాయి కిరణ్, కన్నారపు పరుశురాములు, కన్నారపు శివ శంకర్, రాగల్ల ఉపేందర్, దేవులపల్లి యాదయ్య, వసంత, కొట్టె శ్రీలత, బుద్ధారపు లావణ్య, మౌనిక తదితరులు ఉన్నారు.

# కొండగట్టు అంజన్న పాలకమండలి ప్రమాణ స్వీకారం

**మల్యాల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంపై హైదరాబాద్ దేవాదాయ ధర్మదాయ శాఖ ఈనెల 10న విడుదల చేసిన జీవో నెం. 62 మేరకు శనివారం 14 మంది సభ్యులు వకుళాభరణం మారుతి స్వామి, గన్ను



శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి శ్రవన్ కుమార్, పుల్కం నర్సయ్య, ఉప్పుల గంగాధర్, బండపెల్లి యాదగిరి, దాసరి రాజేందర్రెడ్డి, జన్న సురేందర్, పోచమల్ల ప్రవీన్ కుమార్, కొంక నర్సయ్య, బోడ్ల సతీష్ వోల్లాల లింగాగౌడ్, బెంద్రం మాధవరెడ్డి, ముద్దం రవి, ఎక్స్ ఆఫీషియో సభ్యునిగా ప్రధాన అర్చకుడు తిరుకోవెల జితేంద్ర ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరయ్యారు. అధికారులు పాలకమండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం వారిని శాలువలతో సత్కరించారు. ఆలయంలో ఎమ్మెల్యేతో పాటు ట్రస్ట్ సభ్యులను అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య ఆశీర్వదించి చిత్రపటాలు స్వామి వారి ప్రసాదం అందజేశారు. తమ నియమాకానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు పాలకమండలి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... స్వామి వారి దయతోనే కొండపై సభ్యులుగా అవకాశం రావడం అదృష్టమని, ట్రస్టీ సభ్యులుగా నియమకమయిన ప్రతి ఒక్కరు అనునిత్యం భక్తుల సౌకర్యం కొరకు పనులు చేయాలన్నారు. కొండపై సీతమ్మ కన్నీటీదార ప్రాంతంలో నూతన రోడ్డు, నూతనకోనేరు, రేకుల షెడ్లు, హనుమాన్ స్థూపం పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే 16 కోట్ల 27 లక్షల రూపాయలు వెచ్చించామన్నారు. ఇదివరకే అసెంబ్లీలో కొండగట్టు ప్రస్తావన వచ్చిందని కొండకు త్వరలో ముఖ్యమంత్రి కెసిఆర్ వస్తారని ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు అవుతుందని దాదాపు 100 కోట్లతో ఆలయ అభివ ద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎసీ చంద్రశేఖర్, కరీంనగర్ గ్రంథాలయ చైర్మెన్ రవిందర్ రెడ్డి, ఈవో వెంకటేష్, సర్పంచ్లు తిరుపతిరెడ్డి, సుదర్శన్, కృష్ణారావు, జడ్పీటీసీ రాంమెహన్ రావు, నాయకులు జనగం శ్రీనివాస్, మధుసూధన్ రావు, రాజనర్సింగరావు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# సిఐపై చర్య తీసుకోండని డిసిపికి వినతిపత్రం : సిపిఎం

**జనగామ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** సిపిఎం జనగామ జిల్లా నాయకత్వం పట్ల అప్రజాస్వామికంగా వ్యవహరించిన జనగామ సీఐపై చర్యలు తీసుకోవాలని



జనగామ డిసిపికి సిపియం జనగామ జిల్లా కమిటి వినతిపత్రం అందజేసింది.

జనగామ జిల్లా పరిపాలన సౌలభ్యం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ఏ.సి. రెడ్డి నగర్ కాలనీ వాసుల ఇండ్లు ఖాళీ చేసి స్థలాలను త్యాగం చేస్తే కలెక్టర్ కార్యాలయం నిర్మాణం జరిగిందని, ప్రారంభోత్సవానికి అధికారికంగా సిపిఎం జిల్లా నాయ కత్వంను ఆహ్వానించాల్సిన ప్రభుత్వం, జిల్లా అధికారులు మరిచారని, కనీసం జిల్లా అభివృద్ధికి సంబంధించిన అంశాలపై మెమోరాండం ఇస్తామని అనుమతించాలని కోరినా నాయకత్వాన్ని సీఎంకు మెమోరాండం ఇప్పిస్తా నేనే తీసుకెళ్తారండి అని జనగామ సీ.ఐ. బాలాజీ వర ప్రసాద్ మోసపూరిత మాటలు చెప్పి పోలీసు వాహనంలో ఎక్కించి సిపిఎం జిల్లా నాయకత్వాన్ని లింగాలగణపురం పోలీస్ స్టేషన్‌కు అక్రమంగా తరలించారని ఆరోపించారు. రాత్రి 8 గంటల వరకు వదిలిపెట్టకుండా ఎన్నిసార్లు ఫోన్ చేసినా రిసీవ్ చేసుకోకుండా అత్యంత అప్రజాస్వామికంగా సిపిఎం పార్టీ నాయకత్వం పట్ల కక్షపూరితంగా వ్యవహరించిన జనగామ సీఐ బాలాజీ వరప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోపార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు డిసిపి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఇర్రి ఆహేల్య, బొట్ల శేఖర్, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, యం.డి అజారుద్దీన్, పి. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణ, సైబర్ సెక్యూరిటీపై అవగాహన

**తరిగొప్పుల ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తరిగొప్పుల నందు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెట్టుగారి అయిలయ్య అధ్యక్షతన మాదక ద్రవ్యాల వినియోగం



నివారణ మరియు సైబర్ సెక్యూరిట పై అవగాహన అనే అంశంపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెట్టుగారి అయిలయ్య మాట్లాడుతూ.... పిల్లలందరూ బాలిక ద్రవ్యాల వినియోగం వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలని సమాజం పట్ల బాధ్యతను కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన తరిగొప్పుల మండలం పోలిసు ఇన్స్పెక్టర్ డి. నరేష్ మాట్లాడుతూ.... గుట్కా, గుడుంబా, గాంబ్లింగ్ (4జి) లా వాడకానికి దూరంగా ఉండాలి. ఇంటర్నెట్ వాడకం వల్ల కలిగే లాభనష్టాలను తెలుసుకోవాలని తెలియని నంబర్ నుండి వచ్చే ఆన్లైన్ లింకుల నుండి జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జంగ వీరయ్య, ఉపాధ్యాయులు రవీందర్, జోసఫ్ బేబీ, కృష్ణారెడ్డి, కట్ల యాదగిరి, మహమ్మద్ పాషా, శ్రీనివాస్, కొండం రజిని, పద్మజ, నరసయ్య, ప్రవీణ్ కుమార్, నీరజా, అన్వర్ సుల్తాన, కళావతి, లక్ష్మి, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పశు సంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల

## ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

**కరీంనగర్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్య నగర్ లో ఉన్న ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ పాలిటెక్నిక్ కళా శాల సమస్యలు పరిష్కరించాలి విద్యార్థులను వేధిస్తున్న ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని రోడ్డుపై రాస్తారోకో చేసి పీవీ నరసింహారావు విశ్వ విద్యాలయం డీన్‌తో సంప్రదించి ధర్నా విరమించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ పాలిటెక్నిక్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి, ప్రిన్సిపాల్ ను సాస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులతో కళాశాలలో ప్రాంగణం ఉన్న చెట్లను మరియు పట్టి పని, చేపిస్తున్నాడు, గతంలో ప్రిన్సిపాల్ రాం బాబు అవినీతి అక్రమాలకు పాల్పడిన ఘటనలు కూడా ఉన్నాయి అని పేర్కొన్నారు. కనీసము రెగ్యులర్ గా కలశాలకు హాజరు కావడం లేదు అదే విధంగా మానసికంగా విద్యార్థులను వేధిస్తున్న ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలి అని దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. సమస్యా పరిష్కారం చేయకుంటే పీవీ నర్సింగరావు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఛాంబర్




ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల శ్రీకాంత్, విద్యార్థులు వాసు, వివేక్, ప్రకాష్, నందు, శేఖర్, సందీప్, భారతి, రేనశ్రీ, వర్ష, శిరీష, ప్రసన్న, కావ్యప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.



కరీంనగర్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పి. బండి సంజయ్ కుమార్‌ను సన్మానించిన బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బీజేపీ నాయకులు

# చిట్టాపూర్‌లో భీమన్న 26వ వార్షికోత్సవం

**మల్లాపూర్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** శ్రీ భీమన్న 26వ వార్షికోత్సవం జాతర అన్నదాన కార్యక్రమం చిట్టాపూర్ లో జరిగింది. ఆదివాసి నాయకపోడ్ సేవాసంగం ఆధ్వర్యంలో సర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ లక్ష్మి, కేడీసీసీ చైర్మన్ మోహన్ రెడ్డి, సంఘ



అధ్యక్షులు మట్ట నరేష్, బేస్ రాజేష్, జిల్లా ఆదివాసి అధ్యక్షులు డా. సంజీవ్, గ్రామ ప్రజలు పాలొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు రవీందర్ పాల్ సింగ్ బదిలీ, వీడుకోలు


**జగిత్యాల రూరల్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** జగిత్యాల మండలం నర్సింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ పాల్ సింగ్ బదిలీపై వెళ్తున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని పాఠశాల పక్షాన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులు కార్యక్రమానికి హాజరై ప్రధానోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ సి హెచ్ఎం. కే రాజేశ్వరరావు, నర్సింగాపూర్, వంజరి పల్లి సర్పంచులు గడ్డం సరోజ మల్లారెడ్డి, చేగుంట రజిత



గంగారాం, ఎంపిటిసి మంగళాపురం మహేష్, జగిత్యాల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు, ఉపాధ్యాయ బృందం గంగ మోహన్, రవికుమార్, రాజా చందర్, శ్రీనివాస్, స్వప్న ప్రియ, అరుణ, విలాసిని, శ్రీలత, ఆసియా భాను, ప్రైమరీ హెచ్ఎం రవీందర్ విద్యార్థి బృందం పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ ధర్మయ్య - సీఐ అభినందనలు

**హుజురాబాద్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** హుజురాబాద్ బస్ స్టాండ్ వద్ద కేశవపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన పిన్ రెడ్డి రవీందర్ రెడ్డి తండ్రి లింగారెడ్డి అనే రైతు తన యొక్క పట్టాదారు పాస్ బుక్ మరియు రెండు చెక్కులు




పడిపోవడం జరిగింది. కానీ ఆ పేపర్స్ ఆటో డ్రైవర్ ధర్మయ్య కు దొరకడం జరిగింది. వాటిని జాగ్రత్తగా స్థానిక హుజూరాబాద్ పోలీసుస్టేషన్ సీఐ కి అందచేసారు. కాగా ఆటో డ్రైవర్ ధర్మయ్య నిజాయితీకి సీఐ అభినందనలు తెలియజేశారు.

# గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## - ఎక్సైజ్ సి.ఐ. రాధ

**కథలాపూర్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** యువత మత్తుపదార్థాలకు అలవాటు పడకుండా సన్మార్గంలో నడిచేలా గంజాయి రహిత సమాజ నిర్మిద్దామని ఎక్సైజ్ సి.ఐ. రాధ అన్నారు. శనివారం గంజాయి నిర్మూలన పట్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడుతూ....మాదక ద్రవ్యాలు శారీరక, మానసిక రుగ్మతలను కలిగించడమే గాక, నైతిక విలువలను దిగజారు



స్తున్నాయన్నారు. హెరాయిన్, స్పీడ్, ఎక్స్టసీ, కొకైన్, మారిజువా, ఎల్ఎస్డి, కట్టమైన్, గామాహైడ్రాక్సీ, బుటిరేట్ తదితర మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరమైనవని వీటికి నుండి యువత బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి నియంత్రణపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని,మండల పరిధిలోని ప్రజాప్రతినిధులకు గ్రామాల్లోని, పట్టణంలోని యువత మత్తు పదార్థాల వాడకం గాని, గంజాయ్ వాడకం గాని చేసినట్లయితే వారిని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎవరు అక్రమంగా రవాణా చేసినా వెంటనే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ ఎస్సై మజీద్, కె. సాయిబాబా, తహసీల్దార్ రాజేధర్, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎం.ఈ.ఓ ఆనంద్ రావు, ఏ.ఎస్.ఐ అలిమోద్దిన్, వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు, ఆబ్కారీ సిబ్బంది రామచందర్, రవి, అఫ్రోజ్, సతీష్, రమ్య, ప్రధానోపాద్యాయులు, కార్యదర్శిలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో
# ఆదిపురుష్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్నాడు. ప్రస్తుతం ఈయన చేతిలో నాలుగు సినిమాలున్నాయి. ఈయన నటించిన రాధేశ్యామ్ విడుదలకు సిద్ధంగా ఉంది. జిల్ ఫేం రాధాకృష్ణ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తుంది. మర్చి 11న ఈ చిత్రం విడుదలకానుంది. ఇప్పటికే ఆదిపురుష్ చిత్రం కూడా షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. ఓంరౌత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. రామాయణం కథను విజువల్ వండర్ గా అత్యంత భారీ బ్జడెట్‌తో టి-సిరీస్ ఫిలింస్ , రెట్రో్ఫ్ైల్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. దాదాపు 400 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలోని కేవలం ఒక ఫారెస్ట్ సీన్ కోసం ఏకంగా 60కోట్లు ఖర్చుపెట్టారని టాక్. ఈ చిత్రాన్ని 15 భాషలల్లో పాన్ వరల్డ్ సినిమాగా విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారట.



దానికి తగ్గట్టే క్వాలిటి కంటెంట్ కోసం అంతమొత్తం ఖర్చు పెట్టారట. ఇందులో ప్రభాస్ రాముడి పాత్రలో నటించగా, కృతి సనన్ సీత పాత్రలో నటించింది. రావణసురుడి పాత్రలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ నటించాడు. ఈ చిత్రం అగస్టు 11న ప్రేక్షకులు ముందుకు రానుంది.

## లాఠీ చిత్ర షూటింగ్‌లో
# గాయపడ్డ విశాల్

ప్రముఖ తమిళ హీరో విశాల్‌కు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. డబ్బింగ్ సినిమాల ద్వారా ఇక్కడి ప్రేక్షకుల ఆదరణనూ దక్కించుకున్నారు. ప్రస్తుతం లాఠీ అనే చిత్రంలో నటిస్తున్న విశాల్ గాయపడ్డాడు. ఈ సినిమాలోని ఓ యాక్షన్ సీన్ ను చిత్రీకరిస్తున్న టైమ్‌లో అతడు ప్రమాదానికి గురయ్యాడు. ఈ విషయాన్ని స్వయంగా విశాల్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. విలన్స్ నుంచి ఓ బాబును కాపాడే సన్నివేశాన్ని తీస్తున్న సమయంలో విశాల్ కు ఇంజ్యూరీ అయ్యింది. ఈ ప్రమాదంలో విశాల్ చేతికి, నుదుటి భాగంలో గాయాలైనట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే విశాల్, ఆర్య ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ఎనిమీ. ఆనంద్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మమతా మోహన్‌దాస్, మృణాళినిరవి హీరోయిన్లుగా నటించారు. గతేడాది నవంబర్‌లో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఇక తాజాగా ఈ చిత్రం డిజిటల్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ సోనీలివ్‌లో ఫిబ్రవరి 18నుండి ఈ చిత్రం ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. థియేటర్లో ఆకట్టుకోలేకపోయిన ఈ చిత్రం ఓటీటీ ప్రియులను ఆకట్టుకుంటుందో లేదో చూడాలి.



# హీరోలంతా జీరోలే
## ఆర్జీవీ వరుస ట్వీట్లతో విమర్శలు

వైఎస్ జగన్‌ను చూసి ఆశ్చర్యపోయా.. హీరోలంతా అంతా జీరోలే'.. అంటూ తాజాగా సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేసిన ట్వీట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. ఏపీ సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డితో చిరంజీవి బృందం ఇటీవల చిత్ర పరిశ్రమలో ఉన్న అనేక సమస్యలపై చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సమావేశంపై సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియా వేదికగా సెటైరికల్‌గా ట్వీట్స్ చేస్తూనే ఉన్నారు. వరుస ట్వీట్లతో సమాశంలో పాల్గొన్న సినీ ప్రముఖులను కామెంట్స్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వర్మ 'హీరోస్ ఆర్ జీరోస్' అంటూ చేసిన పలు వివాదాస్పద వ్యాఖ్యలను అభిమానులు, నెటిజన్లు ఖండిస్తున్నారు. అతి సాధారణ ప్రజాప్రతినిధిగా వైఎస్ జగన్ గారు, పేర్ని నాని గారు సూపర్.. మెగా, బాహుబలి స్టార్స్ అందరికంటే చాలా పెద్ద స్టార్స్‌గా కనిపిస్తున్నారు. ఎందుకంటే భిక్షాటన చేసే రీల్ స్టార్స్ సూపర్ ఆరాధన ట్వీట్స్ పెట్టారు. రియల్ స్టార్స్ వైఎస్ జగన్, పేర్ని నాని ట్వీట్ చేయడానికి ఇబ్బంది లేదు. మహేష్, చిరంజీవి, ప్రభాస్ మొదలైనవారు జూనియర్ ఆర్టిస్టుల మాదిరిగా ఒమెగా స్టార్ చుట్టూ ఎందుకు కూర్చున్నారు. దీన్నిబట్టి వైఎస్ జగన్ నిజమైన మెగా సూపర్ డూపర్ ఒమేగా స్టార్ అని ప్రూవ్ అయింది. రీల్ లైఫ్‌లో మహేష్, చిరు, ప్రభాస్ కాంటి వారు ఫ్రేమ్ మధ్యలో ఉండి పంచ్ డైలాగ్స్ ఇస్తూ ఉంటారు. నిజ జీవితంలో వైఎస్ జగన్ ఫ్రేమ్ మధ్యలో వాళ్లు భయపడ్డారు. భిక్ష కోసం జూనియర్ ఆర్టిస్టుల్లా వేడుకున్నారు. వైఎస్ జగన్ అప్పర్ ఆఫ్ అండర్ స్టార్స్‌ను బహిర్గతం చేశారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రి ఒమేగా స్టార్ వైఎస్ జగన్‌ను చూసి నేను ఆశ్చర్యపోయాను.



## ట్రిపుల్ ఆర్ విడుదలపై
# మరోమారు నీలినీడలు
## ఎగ్జామ్స్, ఐపిఎల్ ప్రభావం పడుతుందన్న అనుమానాలు

పాన్ ఇండియన్ సినిమా 'ఆర్ఆర్ఆర్' గురించి తాజాగా ఓ వార్త వచ్చి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమా మీద పరీక్షల ప్రభావంతో పాటు, ఐపీఎల్ ప్రభావం గట్టిగా పడే అవకాశాలున్నాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా మొదలై ఇప్పటికే దాదాపు 4 ఏళ్ళు అవుతోంది. రెండేళ్ళ లోపే రిలీజ్ చేయాలనుకున్న రాజమౌళి బృందానికి అది సాధ్యపడలేదు. ఇప్పటికే 'ఆర్ఆర్ఆర్' చిత్రాన్ని నాలుగుసార్లు భారీ స్థాయిలో విడుదల చేయాలని తేదీలను ప్రకటించి పలు కారణాల వల్ల వాయిదా వేశారు. ఎట్టకేలకు మార్చ్ 25 న ప్రపంచవ్యాప్తంగా 14 భాషలలో రిలీజ్ చేస్తామని ఇటీవల విడుదల తేదీని ప్రకటించారు. యితే, ఆ సమయంలో ప్రరీక్షలతో పాటు ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రభావం తీవ్రంగానే పడనుందని టాక్ వినిపిస్తోంది. ఈసారి ఐపీఎల్ టోర్నమెంట్‌లో10 జట్లు ఆడబోతున్నాయి. కాబట్టి ఎక్కువశాతం జనాలు క్రికెట్ మ్యాచ్‌లను చూసేందుకే ఆసక్తి చూపిస్తారని చెప్పుకుంటున్నారు. ఇక ఎగ్జామ్ అంటే సినిమాల విడుదలకు పెద్ద మైనసే అని చెప్పాలి. మరి ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో 'ఆర్ఆర్ఆర్' ఈసారైనా సినిమా రిలీజ్ అవుతుందా..లేక మరోసారి వాయిదా పడుతుందా చూడాలి. ఇక ఇందులో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్రలో మెగా స్టార్ రామ్ చరణ్, కొమురమ్ భీమ్ పాత్రలో యంగ్ టైగర్ ఎన్.టి.ఆర్..ఇతర కీలక పాత్రల్లో బాలీవుడ్ స్టార్స్ ఆలియా భట్, అజయ్ దేవగణ్, శ్రియ, ఓలివియా మోరీస్ తదితరులు కనిపించబోతున్నారు. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీత దర్శకుడు.



# శరవేగంగా రావణాసుర షూటింగ్

'రావణాసుర' చిత్రానికి సంబంధించిన సెకెండ్ షెడ్యూల్ పూర్తయ్యింది. మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న చిత్రమిది. దీనికి సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగార్కర్, పూజిత పొన్నాడ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రవితేజ కెరీర్‌లో 70వ చిత్రంగా తెరక్కుతున్న 'రావణాసుర' గత నెల సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రారంభమై, రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రెండవ షెడ్యూల్ పూర్తి చేసినట్టుగా చిత్రబృందం పేర్కొంది. ఈ మేరకు టీమ్ అందరూ కలిసి ఉన్న ఓ ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రస్తుతం పూర్తైన రెండు షెడ్యూళ్ళు హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో చిత్రీకరణ జరపగా ..త్వరలో మొదలు పెట్టబోయో 3వ షెడ్యూల్‌ను విదేశాలలో ఎలాన్ చేసినట్టు సమాచారం. ఇక రవితేజ 'ఖిలాడి' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసందే. హిట్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతోంది.




# జగపతిబాబుకు శుభాకాంక్షలు వెల్లువ
## నేరుగా కలసి బర్త్‌డే శుభాకాంక్షలు చెప్పిన ఎర్రబెల్లి

హీరోగా కెరీర్‌ను మొదలుపెట్టి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా దూసుకుపోతున్న నటుడు జగపతిబాబు. లేజెండ్ సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన జగపతిబాబు మోస్ట్ వాంటెడ్ క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారాడు. తెలుగులోనే కాకుండా ఇతర భాషల్లోనూ నటిస్తూ బిజీగా గడుపుతున్నాడు. శనివారం 12న తన 60వ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో అభిమానులు విషెస్ తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జగపతిబాబు నివాసానికి వెళ్ళి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ జగపతిబాబు హీరోగా, విలన్‌గా తన గొప్పనటనతో సినీ ప్రేక్షకులతో అనుబంధాన్ని, అనేకమంది అభిమానులను సంపాదించుకున్నారు. ప్రత్యేకించి ఈయనకు మహిళల్లో ఎక్కువ మంది అభిమానులుంటారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలి. సుధీర్ఘంగా సినిమాల్లో నటిస్తూ మరింత గొప్ప పేరు తెచ్చుకోవాలి. ఆయనకు అనేక అవార్డులు, రివార్డులు రావాలని ఆకాంక్షిస్తున్నాను. చిరకాల మిత్రునికి మరోమారు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. తాజాగా జగపతిబాబు సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవయవ దాన అవగాహన సదస్సుకు జగపతిబాబు ముఖ్య అతిథిగా వచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవదానం చేయడం వల్ల రియల్ లైఫ్‌లోనూ హీరోగా మారొచ్చని తెలిపాడు. మనిషి చనిపోయిన తర్వాత 200 గ్రాముల బూడిద తప్ప ఇంకేమీ మిగలదని, కానీ అవయవదానం చేయడం వల్ల ఏడెనిమిది మందికి పునర్జన్మ కలిగించిన వాళ్లం అవుతామని చెప్పుకొచ్చాడు. అవయవ దానం చేసిన వాళ్ళకి పద్మశ్రీలు పద్మ భూషణ్ లు ప్రదానం చేయాలని ఆయన అన్నారు.



## ప్రధానోపాధ్యాయురాలు బోనాల సునీత
# సేవలు మరువలేనివి

**హుజురాబాద్ ఫిబ్రవరి 12 (ప్రజామంటలు):** శనివారం హుజురాబాద్ కొత్తపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గా పని చేస్తున్న బోనాల సునీత బదిలీపై వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో బోనాల సునీత అందించిన సేవలు మరువలేనివని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఏనుగుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చేరినప్పటి నుండి బోనాల సునీత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం తో పాటు సంస్కారంతో కూడిన సృజనాత్మక విద్యను అందించారని కొనియాడారు. ముఖ్యంగా వలస కూలీల పిల్లలను





పాఠశాలలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించడం తో పాటు స్వచ్ఛత పరిశుభ్రత కూడా నేర్పించారు అని తెలిపారు. తద్వారా స్వచ్ఛత విషయంలో పాఠశాలకు అత్యుత్తమ ర్యాంకు వచ్చేలా కృషి చేశారన్నారు అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు సునీత గారికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు మరియు విద్యార్థిని విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, స్థానిక కౌన్సిలర్ కుమార్, ఎస్ఎంసి వైస్ చైర్మన్ భాష బోయిన రజిత, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఆకుల చంద్ర మొగిలి కవిత, పార్ట్ టైం స్వీపర్ కొమురయ్య, అంగన్వాడీ ఆయా శ్రీలత, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు రాజమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com